బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శుక్రవారం-16, అక్టోబర్ - 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

78వ బ్యాచ్ నుంచి 151 ఐపీఎస్‌లు



మిగతా 2లో..

కామారెడ్డి మున్సిపాలిటీలో అక్రమాలపై విచారణ..



మిగతా 2లో..

ఈసారి తీవ్రవాద దాడి జరిగితే

తీవ్రంగా స్పందిస్తాం..



- పాకిస్తాన్‌కు రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ-అక్టోబర్ 15 :
పాకిస్తాన్ వైపు నుంచి మరోసారి ఇండియాలో ఎలాంటి తీవ్రవాద దాడి జరిగినా ఇకపై తీవ్రంగా స్పందిస్తామని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ మేరకు పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీవ్రవాదాన్ని అణచివేసే చర్యలపై కీలక వ్యాఖ్యలు చేశారు.సరిహద్దు తీవ్రవాదాన్ని అణచివేయడంలో ఇండియా రాజీపడబోదని మరోసారి పునరుద్ఘాటించారు. శాంతి, ద్వైపాక్షిక చర్చలకు ఇండియా ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, అంతమాత్రాన దాన్ని ఇండియా బలహీనతగా భావించవద్దన్నారు. "తీవ్రవాదంపై భారత్ స్పందించే విధానంలో నిర్ణయాత్మక మార్పు వచ్చింది. భారత్‌కు పొంచి ఉన్న ముప్పును మూలాల నుంచి తొలగించే చర్యలు

మిగతా 3లో..

ఎల్‌నినో ఎఫెక్ట్..తెలంగాణకు వర్షాభావ గండం!

- పరిస్థితులు చేయిదాటే ప్రమాదం..
- సీఎం రేవంత్‌రెడ్డి ఆందోళన
- రాష్ట్ర జలాశయాల్లో 209 టీఎంసీల నీటి నిల్వలే
- వర్షాలు తగ్గితే తాగు, సాగునీటి అవసరాలకు సవాల్
- 30 లక్షల పంపుసెట్లతో పెరిగిన విద్యుత్ డిమాండ్
- 20 వేల మెగావాట్లకు చేరిన విద్యుత్ వినియోగం
- నీటి పొదుపు, ముందస్తు ప్రణాళికతోనే నష్టాల నివారణ
- రైతులు అప్రమత్తంగా ఉండాలి.. వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి

హైదరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లుగానే పరిస్థితులు చేయిదాటేలా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రకృతి విపత్తును ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడవచ్చని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో



ప్రజలు, రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతోపాటు వ్యవసాయం, విద్యుత్ సరఫరా విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంపై నిర్వహించిన సమావేశం

మిగతా 3లో..

రోడ్డు మీదికి 3వేల రైతు కుటుంబాలు..



- రైతు బీమాపై ప్రభుత్వం తక్షణమే మేల్కోవాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

హైదరాబాద్-అక్టోబర్ 15 :
ఒక్క సిద్దిపేట నియోజకవర్గంలోనే 22 మంది రైతులు చనిపోయారు.. ఆగస్టు 15 నుండి ఇప్పటి వరకు 22 మంది రైతులు చనిపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు.ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లా డుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 3000 మంది రైతులు చనిపోయారని సమాచారముంది. ఈ 3 వేల కుటుంబాలు రైతు బీమా అందకపో వడంతో నేడు రోడ్డుమీద పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తక్షణమే ప్రభుత్వం మేల్కోవాలని సూచించారు.. ఈ 3 వేల కుటుంబాలకు కూడా రైతు బీమా డబ్బులు వెంటనే చెల్లించి ఆయా కుటుంబాలను

మిగతా 3లో..

తెలంగాణ ఉద్యమకారులకు శుభవార్త..



ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ!

వివరాలు 4లో..

ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ.. రూ.1.20 లక్షల లంచం తీసుకుంటూ పట్టివేత



వివరాలు 2లో..

రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలి..

సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్-అక్టోబర్ 15 : కాంగ్రెస్ సర్కార్ రూ. 3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్‌సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో రూ. 3 వేల కోట్ల భారీ స్కామ్‌కు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముందే ముఖ్యమంత్రి చీకటి ఒప్పందం చేసుకొని.. కావాలనే కృత్రిమ బొగ్గు కొరత, కరెంట్ సంక్షోభం సృష్టించి అదను చూసి కంపెనీని రంగంలోకి దింపారు. భోత్రా లాజిస్టిక్స్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న అన్ని రహస్య అగ్రిమెంట్లు బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికన సదరు కంపెనీని ఎంపిక చేశారో రేవంత్ సమాధానం చెప్పాలి. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి. రేవంత్ విదేశీ బొగ్గు దిగుమతి పేరిట సింగరేణికి మరణశాసనం రాస్తున్నారు. కాంగ్రెస్-బీజేపీ కలిసి చేస్తున్న ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. విదేశీ బొగ్గు దిగుమతుల విషయంలో ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నారో ముఖ్యమంత్రి రేవంత్ ప్రజలకు స్పష్టం చేయాలన్నారు.యాదాద్రి పవర్ ప్లాంట్‌కు సరఫరా చేసేందుకు సింగరేణిలో +9 బొగ్గు లేదని అబద్ధాలు చెప్పడంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. సింగరేణి సంస్థకు రూ. 60 వేల కోట్ల బాకీ చెల్లించకుండా సంస్థను కుప్పకూల్చే కుతంత్రం చేస్తున్నారని

మిగతా 3లో..

తెలంగాణలో అక్రమ ఔషధ విక్రయాలపై TG SAFE కొరడా



హైదరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణలో అక్రమ ఔషధ విక్రయాలపై TG SAFE అధికారులు కొరడా ఝుళిపించారు. CURE ప్రాంతంతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఏడు జోన్ల పరిధిలో సరోర్‌నగర్, బాలాపూర్, హయత్‌నగర్, ముషీరాబాద్, సికిం ద్రాబాద్, బేగంపేట, అంబర్‌పేట ప్రాంతాల్లోని మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ముఖ్యంగా ఆల్ప్రాజోలం, నైట్రాజెపామ్, ట్రామడాల్ టాబ్లెట్ల విక్రయాలపై అధికారులు దృష్టి సారించారు. వీటితో పాటు కోడైన్‌తో కూడిన దగ్గు సిరప్‌లు, టాపెంటడాల్, ప్రెగాబాలిన్, జోల్పిడెమ్ తదితర ఔషధాల విక్రయాల తీరును పరిశీలిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో

మిగతా 3లో..

26న కృష్ణా బోర్డు మీటింగ్..

ఇరు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ లేఖ



హైదరాబాద్, అక్టోబర్ 15: కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 21వ బోర్డు సమావేశాన్ని ఈ నెల 26వ తేదీన నిర్వహిస్తారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ చైర్మన్ గురువారం సమాచారం అందించారు. సమావేశంలో నీటి వాటాలపై ప్రధానంగా చర్చిస్తారు. ప్రతి నీటి సంవత్సరం అంటే జూన్ 1 నుంచి మే 31వ తేదీ వరకు ఉమ్మడి రిజర్వాయర్ల నుంచి నీటి వినియోగాలకు ఇరు రాష్ట్రాలు ఒప్పందాలు చేసుకోవాలి. అందుకు పూర్తిస్థాయి బోర్డు సమావేశం నిర్వహించాలి. కానీ, ఎల్ నినో పరిస్థితులు నెలకొన్న తరుణంలోనూ ఈ సీజన్‌లో అందుకు భిన్నంగా బోర్డు వ్యవహరించింది. పూర్తిస్థాయి బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయకుండా, కేవలం నీటి వినియోగాలకు సంబంధించిన త్రిసభ్య కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తొలుత ఆగస్టు 24వ తేదీన, తదుపరి ఈ నెల 4వ తేదీన రెండు దఫాలుగా త్రిసభ కమిటీ సమావేశం జరిగింది.

మిగతా 3లో..

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు..

దోపిడీ పాలన




- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 15: : తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, దోపిడీ, లూటీ పాలన అని ఆమె ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో మాట్లాడిన కవిత, ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాల్సిన పాలకులు తమకు అనుకూలమైన వ్యక్తులకు ప్రయోజనాలు చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలో కొందరు తమ అనుచరులు, ఆప్తులకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని కవిత ఆరోపించారు. అర్హతలు లేని వ్యక్తులకు కమీషన్ల కోసం పనులు అప్పగిస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ వ్యవహారాల్లో పారదర్శకత ఉండాలని, ప్రజాధనం ప్రజల

17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఎస్ఆర్

హైదరాబాద్, అక్టోబర్ 15: ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. 2027 జనవరి 1 అర్హత తేదీగా స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్) చేపట్టాలని నిర్ణయించింది. 2027 జనవరి 1తో పాటు ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 అర్హత తేదీలకు కూడా ముందస్తు దరఖాస్తులను స్వీకరించనుంది. 2026 నవంబర్ 2లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ పూర్తి చేయాలని ఆదేశించింది. 2026 నవంబర్ 12న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించనుండగా.. నవంబర్ 12 నుంచి డిసెంబర్ 11 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించనున్నారు. డిసెంబర్ 28 లోగా అభ్యంతరాలు, క్లెయిమ్‌ల



పరిష్కారం చేయనున్నారు. జనవరి 4న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నారు. తర్వాత కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులకు అవకాశం కల్పిస్తారు. అర్హులైన యువత, తొలిసారి ఓటు హక్కు పొందే వారికి ప్రత్యేక

మిగతా 3లో..

సీఎంవోపై మంత్రుల గుర్రు!

- సంక్షేమ మంత్రిత్వ శాఖలకు గురుకుల టెండర్లతో ముసలం
- ముదురుతున్న కమీషన్ల పంచాయితీ
- సీఎం కనుసన్నల్లోనే పూర్తి వ్యవహారం
- కీలకమైన ఉన్నతాధికారిపై ఆగ్రహం

మిగతా 4లో..

రూ.8వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ తహసీల్దార్



వివరాలు 2లో..

వైభవంగా బతుకమ్మ సంబరాలు

- మహిళా సిబ్బంది కోసం పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ఏర్పాట్లు చేసిన సీపీ గౌష్ ఆలం
- హాజరైన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్,
- మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,
- డీఎఫ్ఓ సత్యనారాయణ



వివరాలు 3లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

సింగరేణి లాభాల తగ్గుదలపై సమగ్ర నివేదిక విడుదల చేయాలి



● మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు


నల్లగొండ, అక్టోబర్ 15 :సింగరేణి లాభాల తగ్గుదలపై సమగ్ర నివేదిక విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో లాభాల తగ్గుదల, బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ సరఫరా, రైతుల సమస్యలు, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మీడియా సమావేశంలో నిలదీశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, విద్యుత్ రంగానికి కీలకమైన సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక వివరాలను ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.సింగరేణి లాభాలు తగ్గడానికి గల కారణాలను వివరిస్తూ పూర్తి ఆర్థిక నివేదిక, ఆడిట్ వివరాలను విడుదల చేయా లని కోరారు. పన్నులకు ముందు లాభం , పన్నుల అనంతర లాభం , ప్రొవిజన్లు, ఇతర కేటాయింపుల వివరాలను వెల్లడించాలని, కార్మికులకు లాభాల వాటా పెంపుపై పునఃపరిశీలన జరపాలని కోరారు. సోలార్ ప్లాంట్లు, డీజిల్, డిటోనేటర్ల కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.సింగరేణి వాటాల విక్రయం, ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, సంస్థ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చూడాలని పేర్కొన్నారు.రాష్ట్ర విద్యుత్ అవసరాలకు సింగరేణి బొగ్గు ఉత్పత్తి ఎంత మేరకు ఉపయోగపడుతోంది, ఉత్పత్తి తగ్గుదల వల్ల విద్యుత్ సరఫరాపై ఎలాంటి ప్రభావం పడుతోంది అనే వివరాలను గణాంకాలతో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎం.డి. యూసుఫ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండి.ఇలియాస్ ఖాన్, ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ..రూ.1.20 లక్షల లంచం తీసుకుంటూ పట్టివేత



హైదరాబాద్-అక్టోబర్ 15: నగరంలోని సంతోష్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలోని మాదన్నపేట సెక్షన్ విద్యుత్ ఏఈగా పనిచేస్తున్న పందాల సంధ్యారాకేష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. పాత మీటర్ల స్థానంలో ఆరు కొత్త విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కోరగాఅందుకు లంచం డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్ర యించాడు.గురువారం ఏఈ రూ.1.20 లక్షల లంచం తీసుకుంటుండగా అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడి నందుకు గాను అతడిపై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

చికిత్స పేరుతో మహిళకు వేధింపులు.. వైద్యుడి అరెస్ట్



చుంచుపల్లి, అక్టోబర్ 15

వైద్యం పేరుతో వేధింపులకు గురిచేశాడని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తగూడెంలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యుడు నాడికూడి శైలేష్ కుమార్ (39)పై చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కేసు వివరాలను సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రవికుమార్‌తో కలిసి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. ఓ మహిళ ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 114/2026గా భారతీయ న్యాయ సంహిత (దీఎూ), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

రూ.8వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ తహసీల్దార్



వేములవాడ రూరల్-అక్టోబర్ 15

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం దాడులు చేశారు. తహసీల్దార్ కమ్ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఎం. అబూబకర్ , భూ భారతి ఆపరేటర్‌గా పనిచేస్తున్న ప్రైవేట్ వ్యక్తి సంకసాల అనిల్ కుమార్ రూ.8,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఫిర్యాదుదారుడి అత్తకు చెందిన వ్యవసాయ భూమిని ఆయన తండ్రి పేరుపై గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయిం చేందుకు సహకరించే విషయంలో లంచం డిమాండ్ చేసి, నగదును తీసుకుం టుండగా పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

రేవంత్ రెడ్డి అనే మహమ్మారి వచ్చినంక కరెంట్ సర్వనాశనం

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్

హైదరాబాద్-అక్టోబర్ 15 : తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా సం దర్భాల్లో ఇందిరాపార్క్ దగ్గర జరిగిన ధర్నాలు, సమ్మెలు చూ సిన.. కరెంట్ కోతలకు వ్యతిరేకంగా రైతులు కానీయండి..పవర్ హాలీడేస్ డిక్లేర్ చేయాల్సిన అగత్యం వచ్చి పరిశ్రమల కానీ ధర్నాలు చేసిన సంఘటనలు చూసినమని అన్నారు. దానికి కొనసాగింపుగా అన్నట్టుగా పరాకాష్టగా ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి కర్ర పట్టుకొని తెలంగాణ ఏర్పడితే కరెంట్ కష్టాలుంటాయి.తెలంగాణ అంధకారంలో మునిగిపోతదని పత్రికా సమావేశాలు పెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన విషయాన్ని ఒకసారి తెలంగాణ సమాజానికి గుర్తు చేస్తూనే తదనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఒక రుషివలే తపస్సు చేసినట్టుగా అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసి కనురెప్పపాటు కూడా కరెంట్ పోకుండా దేశమంతా నివ్వెరపోయేలా కరెంట్ అందించిన ఘనత కేసీఆర్‌ది.. బీఆర్ఎస్ పార్టీదని దాసోజు శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. కేవలం 7 వేల మెగావాట్ల ప్రతిపాదిత సామర్థ్యం ఉన్న కరెంట్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల వరకు దాన్ని పరిగెత్తించి ప్రపంచమే ఔరా అని అబ్బురపోయే రీతిలో కేసీఆర్ రెవెల్యూషనైజ్ ది ప్రొడక్షన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఇన్ ది స్ట్రేట్ ఆఫ్ తెలంగాణ దేశంలోనే అంత త్వరిత గతిలో కరెంట్ ఉత్పత్తికి తోడ్పడిన ప్రభుత్వం కానీ, నాయకుడు కానీ లేరు. అది కేసీఆర్‌కు మాత్రమే వర్తిస్తుందన్నారు.కరెంట్ అనేది ఏ అభివృ ద్ధికైనా మూల ఇంధనం లాంటిది. ఇవాళ కరెంట్ లేకపోతే ప్రపంచమే అంధకారంలో ఉండేది.. దాన్ని గుర్తించి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రోగ్రెసివ్ పాలసీలు కావొచ్చు.. కెపాసిటీలు పెంచిన తీరు కావొచ్చు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు విద్యుత్ రంగంపై ఖర్చు పెట్టిన తీరు కావొచ్చు. తదననుగుణంగా 20 వేల మెగావాట్ల కరెంట్ సామర్థ్యం పెరిగిన పరిస్థితి ఉందన్నారు. కరెంట్ కష్టాలు లేకుండా అటు పరిశ్రమలుకానీ, రైతులు కానీ, గృహస్తులు కానీ ఎవరికీ ఏ రకమైన ఇబ్బందులు లేకుండా తయారు చేసిన పరిస్థితి. కానీ దురదృష్టవశాత్తు ఇవాళ రేవంత్ రెడ్డి అనే మహమ్మారి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రం గాలు ఎట్లైతే సర్వనాశనం అయ్యాయో.. కరెంట్ కూడా పూర్తిగా సర్వనాశనమైపోతుంది.. విధ్వంసానికి గురవుతుందన్న పరిస్థితిని బీఆర్ఎస్ పార్టీ ఇవాళ బాధతో వ్యక్తీకరిస్తోందన్నారు. తెలిసిన వాడికి చెప్పొచ్చు.. తెలియని వాడికి చెప్పొచ్చు.. కానీ తెలిసీ తెలియని వాడికి చెప్పడం కష్టం. అది రేవంత్ రెడ్డి, ఆయన కేబినెట్, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో స్పష్టంగా కనిపిస్తుందన్నారు.



ఇక నేనేం చేయలేను.. పరిస్థితి చేయి దాటిపోయేలా ఉంది..!



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు.. ఇతర ప్రతిపక్ష నాయకులతో పాటు కొందరు అధికార పార్టీ నాయకులకు పదేపదే చెప్పినా సరే రేవంత్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కోపంతో కాళేశ్వరం, కల్వకుర్తి, మేడిగడ్డ లాంటి ప్రాజెక్టులను వినియోగించకుండా, నీటిని ఒడిసిపట్టకుండా దిగువకు వదిలేశారు రేవంత్ రెడ్డి. తీరా గోవా, ఢిల్లీ పర్యటనలు ముగిశాక ఎల్‌నినోపై రేవంత్ సమీక్ష నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.పైగా, మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. అంతా అయిపోయింది, పరిస్థితి చేయి దాటిపోయింది.. నేనేం చేయలేను అని ముఖ్యమంత్రి హోదాలో ప్రజలను భయపెట్టే మాటలు మాట్లాడటం బుద్ధిహీన శైలికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కరోనా లాంటి ప్రమాదకర పరిస్థితులు ఉన్న సమయంలో కూడా కేసీ ఆర్ వరుసగా ప్రెస్‌మీట్లు పెట్టి, ఏం భయపడకండి అని భరోసా ఇచ్చారు. నేనున్నాను, భయపడకుండా ఉంటేనే క్షేమంగా ఉం టారు, పారాసెటమాల్ వేసుకుంటే చాలు అని గులాబీ అధినేత ధైర్యం చెప్పారు. కానీ, కానీ, ఈరోజు రేవంత్ రెడ్డి అంతా అయి పోయింది, పంటలు వేయకండి, తాగునీటికి కష్టమే, కొందా మన్నా విద్యుత్ దొరకడం లేదు' అని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని విమర్శలు వస్తున్నాయి.

హైదరాబాద్-అక్టోబర్ 15 : ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోకుండా.. 'ఇప్పుడు నేనేం చేయలేను, పరిస్థితి చేయి దాటిపోయేలా ఉంద'ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులెత్తేశారు. ఎల్‌నినోపై సమీక్ష సమావేశం అనంతరం మాట్లాడిన సీఎం ప్రజలందరూ నీళ్లు, విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించాలని సూచించారు. అయితే.. పక్క రాష్ట్రం నుంచి రూ.15కు విద్యుత్ కొనుగోలు చేసి ఇస్తామని చెబుతూనే, మనకు విద్యుత్ కోతలు ఉంటాయని ముఖ్యమంత్రి చెప్పడంపై సర్వత్రా విమర్శలు వెల్లవెత్తుతు న్నాయి.చేతులు కాలాక ఆకులు ముట్టుకున్నట్టు అన్న చందంగా ఉంది సీఎం రేవంత్ రెడ్డి తీరు. శాస్త్రవేత్తలు, ప్రతిపక్షాలు ఎల్‌నినోపై అప్రమత్తం చేసినా.. రైతులకు సాగునీటిపై నిర్లక్ష్యం తగదని వారించినా లెక్కచేయని ముఖ్యమంత్రి ఇప్పుడు పొదుపు మంత్రను సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు నీళ్లు, విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని చెబుతున్నారు. అయితే.. ఎల్‌నినో ముప్పును ముందే గ్రహించిన మిగతా రాష్ట్రాలు 9 నుంచి 10 నెలల ముందే నీరు, విద్యుత్ లాంటి సాధారణ అవసరాలను సమకూర్చుకుంటే.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని

ఎల్‌నినో, కొవిడ్ విపత్తుల కంటే కాంగ్రెస్ ప్రమాదకరం

● బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావుఫైర్

హైదరాబాద్-అక్టోబర్ 15 :

ప్రజలు, ఉద్యోగులు మీ ఉద్యోగాలు ఊడగోడుతారు చూస్కో రేవంత్ అని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావుఫైర్ అయ్యారు. విద్యుత్ సంక్షోభానికి మీ చేతగానితనమే కారణం అని వారి ఉద్యోగాలు పోతాయని సీఎం మాట్లాడటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు మీరు చేసి, అధికారుల మీద నెపం నెట్టడం సీ ఎం, మంత్రులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. బొగ్గు నిల్వలు కూడా పెట్టుకోకుండా విద్యుత్ సంక్షోభానికి కారణ మైంది మీరు కాదా? అని ప్రశ్నించారు. సమీక్షలు కూడా చేయ కుండా, విద్యుత్ రంగాన్ని గాలికి వదిలేసి, కరెంట్ కోతలకు కారణం అయ్యింది మీరేనని గుర్తు చేశారు. ఇప్పుడు నింద మొత్తం అధికారుల మీద వేసి, మీరు సుద్దపూసలా మాట్లాడు తారా? అని మండిపడ్డారు.9 నెలలుగా ఎల్‌నినో ప్రభావం గురించి వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే వచ్చారు. కానీ మీరు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. ఇప్పుడు నిద్ర లేచి అధికారులను సస్పె ండ్ చేస్తామని బెదిరిస్తున్నారు. నిషేధిత భూముల జాబితాలో తప్పు చేసింది మీ ప్రభుత్వమే. కానీ అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడు కరెంట్ సంక్షోభం విషయంలోనూ మా తప్పేం లేదు, అంతా అధికా రులదే అన్నట్లు మాట్లాడుతున్నారు. ఎల్‌నినో, కొవిడ్ లాంటి విప త్తు అంటున్నారు. ఈ రెండింటికంటే మించిన విపత్తు మీ పాలన అని ఎందుకు గుర్తించడం లేదు? అధికారుల ఉద్యోగాలు ఊడ తాయని హెచ్చరిస్తున్నావు.. ప్రజలు, అధికారులు నీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకో రేవంత్ అని హితవు పలికారు.



కామారెడ్డి మున్సిపాలిటీలో అక్రమాలపై విచారణ..

రికార్డుల స్వాధీనం

కామారెడ్డి, అక్టోబర్ 15: నగర మున్సిపాలిటీలో విజిలెన్స్ అధి కారుల తనిఖీలు కలకలం రేపుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు.. వాటికి సంబంధించిన బిల్లుల చెల్లిం పుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ వచ్చిన ఫిర్యాదుల నేప థ్యంలో అధికారులు విచారణపై దృష్టి సారించారు. ఈ క్రమంలో గతంలోనూ విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. తాజాగా మరోసారి కీలక రికార్డులను స్వాధీనం చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా అభివృద్ధి పనులకు సంబంధించిన కొలతల పుస్తకాలు (ఎంబీ రికార్డులు), బిల్లుల చెల్లింపుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలతో మున్సిపాలిటీలోని సంబంధిత విభాగాల్లో చర్చ మొదలైంది.విజిలెన్స్ అధికారులు తాజాగా స్వాధీనం చేసు కున్న ఎంబీ రికార్డులను తదుపరి విచారణ నిమిత్తం హైదరా బాద్‌లోని విజిలెన్స్ ప్రధాన కార్యాలయానికి తరలించారు. అభి వృద్ధి పనులకు సంబంధించిన రికార్డులను అక్కడ పరిశీలించి.. ఫిర్యాదుల్లోని అంశాలను ధ్రువీకరించే అవకాశం ఉంది.

ఖాజీదీ వలలో కీసర డిప్యూటీ తహసీల్దార్..

ఇదిలా ఉంటే.. తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఖాజీదీ) అధికారులకు మరో ప్రభుత్వ అధికారి పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లాలోని కీసర డిప్యూటీ తహసీల్దార్ సందీప్‌రెడ్డి రూ.2.5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు చర్యలు చేపడుతున్న క్రమంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు దాడి చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు తదుపరి విచారణ చేపడుతున్నారు. లంచం డిమాండ్‌కు దారితీసిన పరిస్థితులు, ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే అంశాలపై వివరాలు తెలియాల్సి ఉంది.



78వ బ్యాచ్ నుంచి 151 ఐపీఎస్‌లు

17న పాసింగ్ ఔట్ పరేడ్..రాష్ట్రానికి కేటాయించింది ఇద్దరినే

ఇక్కడి నలుగురు ఇతర రాష్ట్రాలకు..అకాడమీ డైరెక్టర్ సుజిత్ పాండే



హైదరాబాద్, అక్టోబర్ 15: హైదరాబాద్‌లోని సర్దార్ వ ల్లభ్‌భాయ్ జాతీయ పోలీసు అకాడమీ నుంచి 78వ బ్యాచ్ ఐపీ ఎస్‌లలో 151 మంది మొదటిదశ శిక్షణను పూర్తి చేసుకున్నట్టు డైరెక్టర్ సుజిత్ పాండే తెలిపారు. పోలీసు అకాడమీలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 78వ బ్యాచ్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్ ఈ నెల 17న జరుగనున్నదని, దీనికి కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. శిక్షణ పొందిన అధికారుల్లో 135 మంది ఐపీఎస్‌లు కాగా, మరో 16 మంది నేపాల్, భూటాన్, మాల్దీవులకు చెందిన వారు ఉన్నారని చెప్పారు. ఈ బ్యాచ్‌లో 37 మంది మహిళా అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కాగా, ఈ సారి తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపినట్టు తెలుస్తున్నది.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా స్పందిస్తాం..

తీసుకుంటున్నాం. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్, సర్జికల్ స్ట్రైక్స్ వంటి సైనిక చర్యలే ఇందుకు ఉదాహరణలు. ద్వైపాక్షికంగా దాడుల్ని ఖండించే స్థాయి నుంచి గట్టి బదులిచ్చే చర్యలకు దిగుతున్నాం. తీవ్రవాదాన్ని మూలాల నుంచి అంతం చేస్తున్నాం. ఇండియాకు వ్యతిరేకంగా ఉగ్రకార్యకలాపాలకు పాల్పడిన వారిని సగటున ఏడాదిలో అంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. శాంతి నెలకొనాలి అంటే సైనికంగా బలోపేతం కావాలి. సైనిక చర్యలకు సిద్ధంగా ఉండాలి. ఎదురయ్యే ముప్పును తిప్పికొట్టాలి. డిజిటల్ టెక్నాలజీతోపాటు సంప్రదాయేతర భద్రతా ముప్పు పొంచి ఉంది. ముఖ్యంగా 5డీ భద్రతా ముప్పు ఉంది. అది.. తప్పుడు సమాచారం, అస్థిరత, అంతరాయం కలిగించడం, మోసం, విధ్వంసం" అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

ఎల్‌నినో ఎఫెక్ట్..తెలంగాణకు వర్షాభావ గండం!

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో కలిపి ప్రస్తుతం 209 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి నిల్వలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, అవసరాలకు అనుగుణంగా నీటి నిర్వహణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే రైతులు పంటల సాగు, నీటి వినియోగంపై మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.మరోవైపు ఎండ తీవ్రత పెరగడం, వ్యవసాయ అవసరాల కోసం పంపుసెట్ల వినియోగం అధికం కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల పంపుసెట్లు పనిచేస్తుండటంతో విద్యుత్ వినియోగం 20 వేల మెగావాట్ల స్థాయికి చేరిందని తెలిపారు. ఒకవైపు వ్యవసాయానికి విద్యుత్ అవసరాలు పెరుగుతుండగా, మరోవైపు వర్షాభావ పరిస్థితులు నెలకొనడం ప్రభుత్వానికి సవాలుగా మారుతోంది. రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా కొనసాగించడంతోపాటు విద్యుత్ డిమాండ్‌ను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. వర్షాలు ఆలస్యమైనా, సాధారణం కంటే తక్కువగా కురిసినా పంటలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. నీటిని వృథా చేయకుండా అవసరాలకు అనుగుణంగా వినియోగించడం, ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోవడం వంటి చర్యలు ఉపయోగపడవచ్చు.ప్రకృతి పరిస్థితులను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికతో నష్టాలను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. జలాశయాల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు సమీక్షించడం, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడం, రైతులకు అవసరమైన సమాచారం అందించడం, విద్యుత్ సరఫరాను సమర్థంగా నిర్వహించడం వంటి చర్యలు కీలకంగా మారనున్నాయి. ఎల్‌నినో ప్రభావంపై ముఖ్యమంత్రి వ్యక్తం చేసిన ఆందోళన నేపథ్యంలో రానున్న రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యత, విద్యుత్ డిమాండ్‌పై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రోడ్డు మీదికి 3వేల రైతు కుటుంబాలు..

ఆదుకోవాలని ఒక వేళ ప్రభుత్వం దిగి రాకపోతే.. ఈ రైతు కుటుంబాలను తీసుకొచ్చి నీ ఇంటి ముందు ధర్నా చేయాల్సి వస్తదని, సెక్రటేరియట్‌ను ముట్టడించాల్సి వస్తదని సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అంతదూరం తెచ్చుకోకు. ఈ డబ్బులు వెంటనే ఇచ్చి రైతు బీమా పథకాన్ని కొనసాగించి ఆ కుటుం బాలను ఆదుకోండి.. లేదంటే ఈ కుటుంబ సభ్యులందరినీ తీసుకొచ్చి నీ ఇల్లు ముట్టడిస్తామని చెప్పి ఈ సందర్భంగా నేను హెచ్చరిస్తున్నా అని హరీశ్ రావు అన్నారు.బీఆర్ఎస్ పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా రైతు బీమా పథకానికి దూరమైన 3 వేల మంది కుటుంబాలను ఆదుకోవాలని.. అందరికీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి తక్షణమే ఎల్ఐసీకి ప్రీమియం కట్టి రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

తెలంగాణలో అక్రమ ఔషధ విక్రయాలపై TG SAFE కొరడా

నిబంధనలను ఉల్లంఘించిన 137 మెడికల్ షాపులను అధికారులు గుర్తించారు. అనుమతులు లేకుండా మత్తు కలిగించే ఔషధాలను విక్రయిస్తున్నట్లు గుర్తించి, ఆయా షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఔష ధాల విక్రయాల్లో నిబంధనలు పాటిస్తున్నారా? వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయాలు జరుగుతున్నాయా? అనే అంశాలపై తనిఖీల్లో ప్రత్యేకంగా పరిశీలించారు. అక్రమ ఔషధ విక్రయాలను నియం త్రించడంతో పాటు మత్తు కలిగించే మందులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకునే దిశగా అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు.

రూ.3 వేల కోట్ల విదేశీబొగ్గు స్కామ్ ఆపాలి..

ఆరోపించారు. దేశీయ సంస్థలను పక్కనపెట్టి కమీషన్ల కోసమే విదేశీ బొగ్గు కోసం వెంపర్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్ల ముసుగులో ప్రతి టన్నుపై రూ.1,500 చొప్పున ఏకంగా రూ.3,000 కోట్ల దోపిడీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగం సిద్ధం చేశారన్న కేటీఆర్ అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిపై మండిపడ్డారు. సింగరేణిని బలహీనపరిచి.. విదేశీ బొగ్గు దిగుమతికి జరుగుతున్న కుట్రలను చూస్తూ ఊరుకోబోమని కేటీఆర్ హెచ్చరిస్తూ సుదీర్ఘ అంశాలను లేఖలో ప్రస్తావించారు.

కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. దోపిడీ పాలన

ప్రయోజనాల కోసమే వినియోగించాలని ఆమె పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనులు కేటాయిస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలకు, వ్యాపారులకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ జరుగుతున్న పరిణామాలపై కూడా కవిత ప్రశ్నలు సంధించారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన వ్యవస్థల్లోనే అక్రమాలు, బెదిరింపులకు సంబంధించిన ఆరోపణలు రావడం ఏమిటని నిలదీశారు. కమీషన్ల పేరుతో బెదిరింపులకు పాల్పడే వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వం లేదా సంబంధిత అధికారుల వివరణ ఈ కథనంలో ప్రస్తావించలేదు.ఇదే సందర్భంగా మహిళా రైతుల హక్కుల అంశాన్ని కవిత ప్రస్తావించారు. తెలంగాణలో మహిళా రైతుల సాధికారత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి తగిన గుర్తింపు, హక్కులు, ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులతోపాటు వ్యవసాయ కూలీలకు కూడా చట్టపరమైన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా రైతులకు ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కవిత విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ పనుల్లో మహిళల భాగస్వామ్యాన్ని గుర్తించి, వారికి అవసరమైన సహాయాన్ని అందించే విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా రైతులకు గుర్తింపు లభిస్తే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు, తమ హక్కుల కోసం ముందుకు వచ్చేందుకు అవకాశం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, మహిళా రైతుల సంక్షేమంపై దృష్టి సారించాలని కవిత కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే, మహిళా రైతుల సాధికారతకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీశాయి.

17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఎస్ఆర్

ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకూడదని అధికారులను ఎన్నికల సంఘం ఆదేశించింది. అనర్హుల పేర్లు తొలగించడంతో పాటు మరణించినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారి వివరాలను పరిశీలించాలని పేర్కొంది. ఒకే వ్యక్తి పేరుతో బహుళ ఎంట్రీలు ఉంటే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించింది. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపునకు ముందుగా నిర్దేశిత విధానాలు పాటించాలని స్పష్టం చేసింది. ఆధార్ నంబర్ ఇవ్వలేదనే కారణంతో ఓటరు నమోదు దరఖాస్తును తిరస్కరించరాదని తెలిపింది. ఓటరు నమోదు, వివరాల సవరణ కోసం ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. దరఖాస్తుల కోసం జశీవతీం.వఎఅ.స్రశీఅ.అఅ పోర్టల్, జుజ×చీజు యాప్‌ను వినియోగించుకోవాలని సూచించింది. పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి వెళ్లేందుకు రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఒకే ఇంట్లో నివసించే కుటుంబ సభ్యుల పేర్లు సాధ్యమైనంతవరకు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా చూడాలని సూచించింది.

26న కృష్ణా బోర్డు మీటింగ్..

నీటి వినియోగాలపై ఇరురాష్ట్రాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో పూర్తిస్థాయి బోర్డు సమావేశాన్ని నిర్వహించాలని కేఆర్ఎంబీ నిర్ణయించింది. తొలుత అక్టోబర్ 1న సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అది వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా 26వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. జలసౌధలో ఉదయం 11 గంటలకు చైర్మన్ నేతృత్వంలో జరిగే సమావేశానికి బోర్డు సభ్యులు, ఇరు రాష్ట్రాల సెక్రటరీలు హాజరవుతారు.



తెలంగాణలో మూడు వేల మంది రైతుల మృతి

ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, అక్టోబర్15: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా లక్షా 28 వేల కుటుంబాలకు సాయం అందిందని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి బంద్ చేశారని మండిపడ్డారు. రైతు బీమా పథకం బాగుందని.. కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని తాను పలుమార్లు కోరానని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు చనిపోయారని.. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజక వర్గంలో 22 కుటుంబాలు రైతు బీమా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీమా విషయంలో రైతులకు ఎలాంటి భరోసా ఇస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కొత్త బీమా పథకం వచ్చింది లేదు.. అవుతుందో లేదో తెలియదని పెదవి విరిచారు. అంతవరకు ఈ కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన రైతు బీమా పథకాన్ని దేశం మొత్తం అభినందించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులకు కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అయిదారు గంటలు కూడా రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ బాధ్యత ముఖ్యమంత్రిదని అన్నారు. కానీ విద్యుత్ కోతల విషయంలో ఉన్నతాధికారులను సస్పెండ్ చేస్తా అంటే ఎలా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు.మూడు నెలల నుంచి రైతు బీమా ఆగిపోయిందని.. ఆ విషయం మీకు తెలుసా? లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రైతు కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. రైతు బీమా పథకాన్ని ఎందుకు బంద్ చేశారు.. కేసీఆర్‌కు పేరు వస్తుందనా? లేక రైతుల మీద మీకు ప్రేమ లేగనా? అంటూ సీఎం రేవంత్‌కు చురకలంటించారు.వెంటనే ఈ బాధిత రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ఎల్ఐసీలో రైతు ప్రీమియం కట్టాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే బాధిత రైతు కుటుంబాలతో సీఎం ఇంటిని ముట్టడిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు.గురువారం సిద్దిపేటలో రైతు బీమా రాని కుటుంబాలతో ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో తమ సమస్యలను ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి బాధిత కుటుంబాలు తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో హరీశ్ రావు పై విధంగా స్పందించారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు

- మహిళా సిబ్బంది కోసం పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ఏర్పాట్లు చేసిన సీపీ గౌష్ ఆలం
- ముఖ్య అతిథులుగా హాజరైన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్,
- మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఎఫ్ఓ సత్యనారాయణ



హైదరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక చొరవతో పరేడ్ గ్రౌండ్‌లో ఈ సంబరాలకు ఘనమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో, నృత్యాలతో పరేడ్ గ్రౌండ్‌లో సందడి చేశారు.ఈ వేడుకలకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కుటుంబ సమేతంగా హాజరుకాగా, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సత్యనారాయణ కూడా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ... పండుగల వేళల్లో సాధారణ ప్రజల భద్రత కోసం పోలీసులు రేయింబవళ్లు యూనిఫాంలో బందోబస్తు విధుల్లో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా సద్దుల బతుకమ్మ రోజున సిబ్బంది విధుల్లో బిజీగా ఉంటారని, అందువల్ల మహిళా ఉద్యోగులు, సిబ్బంది కుటుంబాలు కూడా పండుగ ఆనందాన్ని ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను ముందుగానే ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శివకుమార్ మాట్లాడుతూ... ప్రజలంతా ఇళ్లలో సురక్షితంగా, ప్రశాంతంగా పండుగలు జరుపుకుంటున్నారంటే దానికి కారణం పోలీస్ శాఖ నిరంతరం నిర్వహించే బందోబస్తు విధులేనని కొనియాడారు. పోలీసు సిబ్బంది సేవలను అభినందిస్తూ, అందరికీ బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఎఫ్ఓ సత్యనారాయణలు మాట్లాడుతూ... కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ యంత్రాంగం మరియు మహిళా సిబ్బంది కోసం సీపీ గారి ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సిబ్బంది అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు అందజేశారు.ఈ వేడుకల్లో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, మహిళా అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీతాలు పెంచేదిపోయి.. తగ్గిస్తారా?

- ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను వెంటనేక్రమబద్ధీకరించాలి
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్, సిద్దిపేట, మెదక్, నాగర్‌కర్నూల్‌లో ఉద్యోగుల దీక్షలు



హైదరాబాద్, అక్టోబర్ 15: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎన్‌హెచ్ ఎం ఉద్యోగుల గురువారం పలు జిల్లాల్లో నిరసనలు చేపట్టారు. సిద్దిపేట, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ తదితర జిల్లాల్లో ధర్నాలు నిర్వహించారు. వీరి ఆందోళనలకు బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు సంఘీభావం ప్రకటించారు. సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు మాజీ మంత్రి హరీశ్‌రావు సంఘీభావం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా శిబిరాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు వేతనాలు పెంచాల్సిందిపోయి.. తగ్గిస్తారా? అని మండిపడ్డారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల మంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వీరిని పట్టించుకోవాలని సూచించారు. కరోనా సమయంలోనూ తమ ప్రాణాలను పణం గా పెట్టి ప్రజలకు ధైర్యా న్ని ఇచ్చి లక్షలాది మందిని కాపాడిన విషయాన్ని గుర్తుచేశారు. మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు సమ్మె కు మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి, రాష్ట్ర ప్రభు త్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వేతనాలు చెల్లించాలని సూచించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్తు డిమాండ్ 20 వేల మెగావాట్లు

ట్రాన్స్‌కో వెల్లడి



హైదరాబాద్, అక్టోబర్ 15 : తెలంగాణలో విద్యుత్తు డిమాండ్ 20,003 మెగావాట్లకు చేరుకున్నదని ట్రాన్స్‌కో వెల్లడించింది. గురువారం రాత్రి 10.29 గంటలకు ఈ డిమాండ్ రికార్డయిందని తెలిపింది. రాష్ట్రంలో ఇదే ఇప్పటివరకు అత్యంత గరిష్ఠ డిమాండ్ అని స్పష్టంచేసింది.ఇప్పటివరకు గత సెప్టెంబర్ 30న నమోదైన 19,892 మెగావాట్ల డిమాండ్‌నే గరిష్ఠంగా ఉన్నది. ప్రస్తుతం ఆ రికార్డు సైతం బ్రేక్ అయినట్టు ట్రాన్స్‌కో తెలిపింది.

కాంగ్రెస్ చేతకాని పాలనతో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం



మాజీ ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 15 : కాంగ్రెస్ తెలివిలేని, చేతకానితనంతోనే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఏర్పడిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ సంక్షో భంతో రాష్ట్రం పరిస్థితి హృదయ విషాదకరంగా ఉందని పేర్కొ న్నారు. అనాలోచితమైన రేవంత్ ఆలోచనలతో రైతులు అరిగోస పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో బొగ్గుగనుల్లో ఉత్పత్తి పూర్తిగా తగ్గిందని ఆరోపించారు.సింగరేణి వ్యాప్తంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి కావాల్సి ఉండగా కాంగ్రెస్ తెలివి తక్కువ తనంతో కేవలం 58 లక్షల మెట్రిక్ టన్ను లకు తగ్గిందని వెల్లడించారు. రాజకీయ కక్షలో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని ఎత్తిపోయడం లేదని, విద్యుత్ పై విషయ పరిజ్ఞానం లేక అధికారులను బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు.

చిన్నగోప్లాపూర్‌లో మూడు పంపులు ఆన్



- కొడంగల్ లిఫ్టనకు ట్రయల్న్
- పరిశీలించిననీటిపారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి
- కాలువ సామర్థ్యాన్ని పెంచాలి

: మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, అక్టోబర్ 15 : భీమా ఫేజ్-1లో అంతర్భాగమైన నారాయణపేట జిల్లా మక్తల్ మండలం చిన్న గోప్లాపూర్ స్టేజ్-1 పంప్‌హౌస్‌లో మూడు మోటర్లను నీటిపారుదల శాఖ అధికారులు గురువారం ఆన్ చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి సాగునీటిని తరలించాలనే లక్ష్యంతో చేపట్టిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భీమా ఫేజ్-1 పంప్‌హౌస్ స్టేజ్-1 నుంచి మూడు మోటర్లను నడిపితే నీటి విడుదల ఎలా ఉంటుందన్న విషయమై రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి పరిశీలించారు. మూడు మోటర్ల ద్వారా 2,050 క్యూసెకుల నీరు స్టేజ్-1 నుంచి పంపింగ్ అవుతున్న నీరు.. గ్రావిటీ మీదుగా భూత్పూర్ రిజర్వాయర్‌కు చేరే వరకు కాలువను పరిశీలించారు. కొడంగల్ లిఫ్టనకు 7 టీఎంసీల నీటిని తరలించేందుకు చేపట్టే చర్యలో భాగంగా.. మూడు మోటర్లు ఒకేసారి ప్రారంభిస్తే గ్రావిటీ ద్వారా నీరు వెళ్తుందా? కాలువ సామర్థ్యం ఎంత? అని దాదాపు 3 గంటలపాటు పరిశీలించారు. అనంతరం పంపింగ్‌ను నిలిపివేశారు.భూత్పూర్ రిజర్వాయర్ నుంచి కొడంగల్ లిఫ్టనకు నీటిని తీసుకువెళ్లేందుకు చేపట్టిన ప్రాజెక్టుకు, భీమా ప్రాజెక్టులోని స్టేజ్-1 చిన్న గోప్లాపూర్ పంప్‌హౌస్ నుంచి నీటిని తరలించే గ్రావిటీ కెనాల్ సామర్థ్యాన్ని పెంచాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. అప్పుడే పంప్‌హౌస్ నుంచి భూత్పూర్ రిజర్వాయర్‌కు నీళ్లు చేరుతాయని రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. గురువారం సాయంత్రం చిన్న గోప్లాపూర్ వద్ద మోటర్లు ఆన్ చేస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం అక్కడికి చేరుకొని పెంటారెడ్డితో చర్చించారు. ఈ ప్రాంతం నుంచి కొడంగల్ ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు చేపడుతున్న చర్యలో భాగంగా, మక్తల్ నియోజకవర్గానికి సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మక్తల్ నియోజకవర్గాన్ని ఎండబెట్టి, కొడంగల్‌కు నీటిని తరలించే ప్రక్రియను చేపట్టే పనులను ఈ ప్రాంత రైతులు సహించబోరని స్పష్టంచేశారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ!

తెలంగాణ ఉద్యమకారులకు శుభవార్త..

హైదరాబాద్, అక్టోబర్ 15: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కల్పించే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రజావాణి వెబ్‌సైట్ ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. దరఖాస్తుల స్వీకరణకు అవసరమైన ప్రత్యేక వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తర్వాత అర్హులైన ఉద్యమకారులు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రూపొందిస్తున్న కార్యాచరణ ప్రకారం.. ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రత్యేకంగా ఆన్‌లైన్ మాడ్యూల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మాడ్యూల్ ప్రారంభమైన తర్వాత నెల రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సమాచారం. ఉద్యమకారులు తమకు సంబంధించిన వివరాలను నమోదు చేసి, ఉద్యమంలో పాల్గొన్నట్లు నిరూపించే ఆధారాలను దరఖాస్తుతో పాటు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఉద్యమ సమయంలో నమోదైన కేసుల వివరాలు, అందుబాటులో ఉన్న ధ్రువపత్రాలు, ఇతర సంబంధిత ఆధారాలను జతచేయాల్సి ఉంటుందని తెలుస్తోంది. దరఖాస్తుల సమర్పణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా సేవలను అందుబాటులోకి తీసుకురా వడం పై ప్రభుత్వం దృష్టి సారించినట్లు సమాచారం.ఆన్‌లైన్ విధానంతో పాటు మీ సేవా కేంద్రాలు, ప్రజావాణి కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించనున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్నవారు, స్వయంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేని ఉద్యమకారులు ఈ కేంద్రాల సేవలను వినియోగించుకోవచ్చు. దరఖాస్తుదారులు తమ వ్యక్తిగత వివరాలు, ఉద్యమంలో పాల్గొన్న కాలానికి సంబంధించిన సమాచారం, కేసుల వివరాలు, గుర్తింపునకు అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాల్సి ఉంటుంది. అయితే దరఖాస్తుకు సంబంధించి ఏయే ధ్రువపత్రాలు తప్పనిసరిగా సమర్పించాలి, ఏయే అర్హతలు ఉండాలి అనే అంశాలపై అధికారిక మార్గదర్శకాలు వెలువడిన తర్వాత మరింత స్పష్టత రానుంది.దరఖాస్తుల స్వీకరణకు నిర్ణయించిన నెల రోజుల గడువు పూర్తయిన తర్వాత అధికారులు తదుపరి ప్రక్రియను ప్రారంభించనున్నారు. సమర్పించిన వివరాలు, పత్రాలను పరిశీలించి దరఖాస్తుదారులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారేనా? వారు సమర్పించిన ఆధారాలు సరైనవేనా? అనే అంశాలపై ధ్రువీకరణ చేపట్టనున్నారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత రికార్డులను పరిశీలించి అర్హులను గుర్తించే అవకాశం ఉంది. ఈ పరిశీలన పూర్తయిన తర్వాత అర్హులైన ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. తద్వారా నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వపరంగా తగిన గుర్తింపు కల్పించేందుకు మార్గం సుగమం కానుంది. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం వారికి గుర్తింపు కార్డులు అందించడంతో పాటు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు కల్పించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కార్డులు జారీ



చేస్తే ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు లభించడంతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వం ప్రకటించే ప్రత్యేక ప్రయోజనాలను పొందేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. అయితే ఏయే సంక్షేమ పథకాలను అమలు చేస్తారు? ఎవరెవరికి ఎలాంటి ప్రయోజనాలు అందిస్తారు? వాటికి సంబంధించిన అర్హతలు ఏమిటి? అనే విషయాలపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన పోరాటంలో కొందరు కేసులను ఎదుర్కోగా, మరికొందరు వివిధ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారం దరినీ గుర్తించి, అర్హులైన వారికి ప్రభుత్వపరంగా గౌరవం కల్పించాలనే డిమాండ్లు గతంలో పలుమార్లు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ దరఖాస్తుల విధానం ద్వారా ఉద్యమకారుల వివరాలను సేకరించి, ఆధారాల ఆధారంగా అర్హులను గుర్తించాలనే ప్రభుత్వ ఆలోచన ప్రాధాన్యం సంతరించుకుంది.మొత్తంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలన్న నిర్ణయం అమల్లోకి వస్తే, అర్హులైన వారికి తమ వివరాలను అధికారికంగా నమోదు చేసుకునే అవకాశం లభించనుంది. ప్రత్యేక మాడ్యూల్ అందుబాటులోకి వచ్చిన తేదీ, దరఖాస్తుల ప్రారంభం, చివరి తేదీ, అవసరమైన ధ్రువపత్రాలు, అర్హత ప్రమాణాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయాల్సి ఉంది. అధికారిక మార్గదర్శకాలు వెలువడిన తర్వాత ఉద్యమకారులు వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవడం అవసరం.

విభేదాలు వేరు.. దేశ గౌరవం వేరు

దేశ వ్యవహారంలో జోక్యం చేసుకుంటే ఊరుకోం : అసద్



హైదరాబాద్, అక్టోబర్ 15: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విధానాలతో తనకు రాజకీయంగా విభేదాలు ఉండవచ్చని, కానీ దేశ గౌరవాన్ని ఎవరైనా అవమానిస్తే సహించేది లేదని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ గురువారం ఎక్స్‌లో స్పష్టం చేశారు. మన దేశ వ్యవహారాలను శాసించే హకు బాహ్య లేదా పాశ్చాత్య శక్తులకు (గోరా) గానీ మరెవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు.దేశ అంతర్గత రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, విదేశీ శక్తుల ముందు దేశ ప్రతిష్ట విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత చౌకైన ధరకే ప్రజలు ఇంటర్నెట్ డేటాను వినియోగిస్తున్నారని గుర్తుచేశారు.

ప్రపంచాన్ని వణికిస్తోన్న ఎల్‌నినో విపత్తు

హైదరాబాద్, అక్టోబర్ 15: ప్రపంచాన్ని ఎల్‌నినో విపత్తు వణికిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్‌నినో ఎఫెక్ట్ ప్రపంచవ్యాప్తంగా ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. 100 దేశాల్లో ఎల్‌నినో ప్రభావం ఉందని ఐక్యరాజ్య సమితి వెల్లడించిందని గుర్తు చేశారు. దీనివల్ల తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని చెప్పారు. అన్ని జీవరాశులపై ఈ ఎల్‌నినో ప్రభావం ఉందని పేర్కొన్నారు. వేసవి తరహాలో అధిక ఉష్ణోగ్రతలు.ఎండల తీవ్రత బాగా పెరిగిందని చెప్పారు. వేసవి తరహాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. విద్యుత్‌తో పాటు నీటి అవసరాలు కూడా పెరుగుతున్నాయని వివరించారు. అయినా డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తూ.. రైతులు, పరిశ్రమలకు సరఫరా చేస్తోందని అన్నారు.ఓ సీజన్ పంట వాయిదా వేసుకోవాలి.ఎండాకాలం పంటలు వేయడం మానుకోవాలని రైతులకు సీఎం రేవంత్ సూచించారు. ఒక సీజన్ పంటను వాయిదా వేసుకోవాలని వారికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎవరో చెప్పిన మాటలను నమ్మొద్దంటూ రైతులకు స్పష్టం చేశారు. రైతులతోపాటు రైతు కూలీలకూ కూడా ఇబ్బందికర పరిస్థితులు నెలకున్నాయని వివరించారు. రైతు కూలీలను ఉపాధి హామీ పని ద్వారా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉపాధి కూలీల ద్వారా చెరువులు, కుంటలను వచ్చే వర్షాకాలానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పథకాలతో ఎల్‌నినో విపత్తును ఎదుర్కొందామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. పైశాచిక ఆనందం పొందుతున్న కొందరు..రాష్ట్ర పరిస్థితిని చూసి కొందరు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి సీఎం రేవంత్ విమర్శించారు. ఎల్‌నినో పరిస్థితులపై అఖిలపక్షంతో సబ్ కమిటీ చర్చలు జరుపుతుందని తెలిపారు. త్వరలో కేంద్రానికి నివేదికలు అందించి.. సాయం కోరుతామని అన్నారు. అవసరమైన విద్యుత్ కొనుగోలుకు సాయం చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. కేంద్రం నుంచి విద్యుత్ కొనుగోలుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విపత్కర పరిస్థితుల్లో కేంద్రాన్ని సాయం కోరుతున్నామని చెప్పారు.పార్టీలు, పౌరులు ప్రభుత్వానికి సహకరించాలి.కోవిడ్



సమయంలో తాము రాజకీయాలు చేయలేదని వివరించారు. ప్రధాని ఇచ్చిన ప్రతి పిలుపును అమలు చేశామని గుర్తు చేశారు. వ్యాక్సిన్ వచ్చే వరకు కోవిడ్ విషయంలో జాగ్రత్త పాటించామని తెలిపారు. కోవిడ్ నాటి స్ఫూర్తినే ఇప్పుడు రాజకీయ పార్టీలు చూపాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలు, పౌరులు ప్రభుత్వానికి సహకరించాల్సిన సమయమిదని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తును అందరం కలిసి ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. సాగునీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నోరు లేని మూగ జీవాలను కాపాడుకోవాలని సూచించారు.దసరా తర్వాత అఖిల పక్ష చర్చలు..చలికాలంలోనే ఎండాకాలాన్ని మించిన వేడి కనిపిస్తోందని సీఎం రేవంత్ తెలిపారు. సాగు, తాగునీటితోపాటు విద్యుత్ విషయంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. నాడు కాంగ్రెస్ పార్టీ జై జవాన్.. జై కిసాన్ నినాదం తీసుకుందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. దసరా తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో అఖిలపక్షంతో చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కేంద్రంలోని పెద్దలను కలుస్తాం..అఖిలపక్షం తర్వాత కేంద్రంలోని పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఎల్‌నినోపై నిరంతరం చర్చలకు భట్టి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ నియమించినట్లు చెప్పారు. ఏ రోజుకారోజు వివరాలు తెలిపేందుకు నోడల్ అధికారిని నియమిస్తామని ప్రకటించారు. ఎల్‌నినోపై నోడల్ ఆఫీసర్‌గా మాజీ సీఎస్ కె. రామకృష్ణారావు నియమించినట్లు వెల్లడించారు. నోడల్ ఆఫీసర్ ఇచ్చిందే అధికారిక సమాచారంగా భావించాలని ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు

కాంగ్రెస్ అసమర్థతతోనే సాగునీటి సంక్షోభం



ఏపీలో లేని కరెంట్ కష్టాలు తెలంగాణలోనే ఎందుకు?: వేముల

హైదరాబాద్, అక్టోబర్ 15: కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతోనే రాష్ట్రంలో సాగునీటి సంక్షో భం ఏర్పడిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అప్పటి సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తును అందించి రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు.కాంగ్రెస్ పాలనలో కనీసం 6 గంటలు కూడా కరెంట్ ఇవ్వలేని దుస్థితికి దిగజారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాలు లేకపోవడమే విద్యుత్తు కొరతకు కారణమంటూ ప్రభుత్వం కుంటిసాకులు చెబుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏపీలో లేని కరెంట్ కో తలు తెలంగాణలోనే ఎందుకు నెలకొన్నాయని నిలదీశారు.రాష్ట్రంలో కరెంట్ కొరత రాకూడదనే కేసీఆర్ ముందుచూపుతో కొత్తగూడెం (800 మెగావాట్లు), భద్రాద్రి (540 మెగావాట్లు), యాదాద్రి (4,000 మెగావాట్లు) వంటి భారీ థర్మల్ విద్యుత్తు కేంద్రాలను నిర్మించారని గుర్తుచేశారు. ప్రభుత్వం థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా చేయకుండా ఉత్పత్తిని 13 వేల మెగావాట్లు తగ్గించిందని ఆరోపించారు. సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు మాయమయ్యాయని మాజీ మంత్రి హరీశ్‌రావు నిరూపించినా ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు

సీఎంవోపై మంత్రుల గుర్రు! సంక్షేమ మంత్రిత్వ శాఖలకు గురుకుల టెండర్లతో ముసలం

ముదురుతున్న కమీషన్ల పంచాయితీ
సీఎం కనుసన్నల్లోనే పూర్తి వ్యవహారం
కీలకమైన ఉన్నతాధికారిపై ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 15: సంక్షేమ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన టెండర్ల వ్యవహారంలో ముఖ్యమంత్రి కార్యాలయ జోక్యం ఆయా శాఖల మంత్రులకు ఆగ్రహం తెప్పించినట్టు తెలుస్తున్నది. ఈ వ్యవహారాలన్నీ కొనసాగిస్తున్న సీఎంవోలోని ఓ ఉన్నతాధికారి తమను బేఖాతరు చేయడంపై వారు రగిలిపోతున్నట్టు సమాచారం.నిజానికి ముఖ్యమంత్రే చక్రం తిప్పుతున్నారని, ఆయనను ఎదిరించలేక మంత్రులు సదరు ఉన్నతాధికారిపై గురిపెట్టినట్టు మరో వాదన వినిపిస్తున్నది. ఈ మొత్తం వ్యవహారంలో చేతులు మారిన కమీషన్లు తమ వరకూ రాకపోగా.. తమ శాఖల్లో జరుగుతున్న వ్యవహారం గురించి కనీసం తమకు సమాచారం కూడా ఇవ్వకపోవడంపై సదరు మంత్రులు భగ్గుమంటున్నట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలతోపాటు, సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బా విద్యాలయాలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఆయా విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు, యూనిఫామ్స్, స్టేషనరీ, దుప్పట్లు, బూట్లు, సాక్సులు మొత్తంగా 24రకాల వస్తువులను ప్రభుత్వమే అందిస్తున్నది. ఆయా వస్తువుల సప్లయ్ కోసం ఈ ఏడాది సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ నేతృత్వంలో అన్ని గురుకుల సొసైటీల కార్యదర్శులతో ప్రత్యేకంగా ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (పీఎంయూ)ను ఏర్పాటుచేసింది. దానికే ధరల ఖరారు, టెండర్ ప్రక్రియను అప్పగించింది.బుక్స్ స్టేషనరీకి సంబంధించి దాదాపు రూ.1200 కోట్ల వర్క్‌ఆర్డర్, ఫుడ్ ప్రొవిజన్ (కిరాణా సామగ్రి) వర్క్‌ఆర్డర్ దాదాపు రూ.800 కోట్లు మొత్తంగా రూ.2 వేల కోట్ల ఆర్డర్‌ను పీఎంయూనే నిర్వహించింది. ఈ వ్యవహారం మొత్తం సీఎంవోలోని ఓ ఉన్నతాధికారి, మరికొందరు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కొనసాగింది. వారే చక్రం తిప్పి అధిక ధరలకు గుజరాత్ కంపెనీలకు, మరికొందరు తమ అనుయాయులకు కట్టబెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో సంక్షేమశాఖలకు నేతృత్వం వహిస్తున్న మంత్రులు, అధికారులెవరికీ కనీస సమాచారం కూడా ఇవ్వలేదని తెలుస్తున్నది.రూ.2,000 కోట్ల వ్యవహారంలో తమను పట్టించుకోకపోగా, కనీస సమాచారమివ్వకపోవడంపై ఆ శాఖల మంత్రులు ఇప్పటికే పూర్తిగా రగిలిపోతున్నట్టు సమాచారం. టెండర్లకు సంబంధించిన పూర్తి సమాచారమివ్వాలని పదేపదే సీఎంవోలోని ఉన్నతాధికారిపై ఇద్దరు మంత్రులు ఒత్తిడి తీసుకువచ్చినా జవాబు ఇవ్వకపోగా, ఆ అధికారిని ఒత్తిడి చేయవద్దని రివర్స్‌లో మంత్రులకే సీఎంవో వర్గాలు హుకుం జారీచేసినట్టు తెలిసింది. ఆ ఉన్నతాధికారి సైతం టెండర్ల అంశాన్ని పూర్తిగా తామే చూసుకుంటామని మంత్రుల మొఖం మీదే చెప్పగా వారు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారని తెలుస్తున్నది. దీనంతటికీ అసలు కారణం కమీషన్ల పంచాయతీనేనని తెలుస్తున్నది. ఈ టెండర్ల వ్యవహారంలో మొత్తంగా చక్రం తిప్పింది ముఖ్యమంత్రేనని సమాచారం. కాగా నిందలు తమపై పడుతున్నాయని మంత్రులు తీవ్రంగా రగిలిపోతున్నారు. వాస్తవంగా వర్క్ ఆర్డర్లను దక్కించుకున్న ఏజెన్సీలు 45 రోజుల్లో సరుకులను పూర్తిస్థాయిలో సప్లయ్ చేయాలి. కానీ వర్క్‌ఆర్డర్ అప్పగించి రెండు నెలలు గడిచిపోయినా కనీసం 50 శాతం కూడా సప్లయ్ కాలేదు. మరోవైపు సప్లయ్ చేస్తున్న యూనిఫామ్స్, బూట్లు, సాక్సులు నాణ్యతలేనివని, సైజులు కూడా విద్యార్థులకు సరిపోయేవి కావని ఆరోపణలు వస్తున్నాయి. కిరాణా సామగ్రి ఇప్పటికీ పూర్తిగా సప్లయ్ కాలేదు. టెండర్లను చక్కబెట్టిన సదరు ఉన్నతాధికారిని ఉపేక్షిస్తూ.. నాణ్యతాలోపాలపై తిరిగి సంక్షేమశాఖల అధికారులనే బాధ్యులను చేస్తుండడం కొత్త వివాదానికి దారితీసింది.ఇది సదరు మంత్రులకు మరింత ఆగ్రహం తెప్పించినట్టు సమాచారం. తాజాగా సంక్షేమశాఖల పరిధిలోని ఇతర వ్యవహారాల్లోనూ సీఎంవో వర్గాలు వేలుపెడుతుండటంపై మంత్రులు మరింతగా రగిలిపోతున్నారని తెలిసింది. కుట్టుమిషన్ల టెండర్లు, ఎస్సీ అభివృద్ధిశాఖలో ఉపాధి శిక్షణకు సంబంధించిన వర్క్‌ఆర్డర్లను నేరుగా కొందరు అనుయాయులకు కట్టబెట్టేందుకు సీఎం సన్నిహిత నేతలు, సదరు ఉన్నతాధికారి పావులు కదుపుతున్నట్టు సమాచారం. నిరుద్యోగ అభ్యర్థుల ఉచిత శిక్షణకు సంబంధించి కొందరికి మొబిలైజేషన్ అడ్వాన్స్‌లను సైతం చెల్లించినట్టు తెలిసింది. ఈ వ్యవహారం తెలిసి ఆయాశాఖల మంత్రులు నిప్పులు చెరుగుతున్నట్టు సమాచారం. పేరుకే శాఖలు తమ వద్ద ఉన్నాయి తప్ప వ్యవహారాలన్నీ సీఎం కార్యాలయం నుంచి కొనసాగుతున్నాయని వాపోతున్నట్టు చెప్పుకొంటున్నారు. సీఎం ఒంటెత్తు పోకడలను ఎదిరించలేని అసహాయస్థితిలో ఉన్న మంత్రులు సదరు ఉన్నతాధికారిపై గురిపెట్టినట్టు ఆయా శాఖల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు ఉన్నతాధికారిపై ఇటీవల కొన్ని పత్రికల్లో వరుసగా కథనాలు ప్రచురితమవుతున్నాయి. అవినీతి పరాకాష్టకు చేరిందని, ఉన్నతాధికారి ఏకఛత్రాధిపత్యం చెలాయిస్తున్నారని, మంత్రులు సైతం సదరు ఉన్నతాధికారిపై గరం అవుతున్నారనేది వాటి సారాంశం. అయితే ఆ కథనాల వెనుక సదరు మంత్రులే ఉన్నారని చెప్పుకొంటున్నారు.ఇదిలాఉండగా, టెండర్ల వ్యవహారంలో వందల కోట్ల కుంభకోణం జరిగిందని, వర్క్ ఆర్డర్, చేసుకున్న అగ్రిమెంట్లకు, క్షేత్రస్థాయిలో సరఫరా అవుతున్న వస్తువులకు, నాణ్యత ప్రమాణాలకు ఏమాత్రం పొంతన లేదని ఆరోపణలు వస్తున్నాయి. థర్డ్ గ్రేడ్ సరుకులను సరఫరా చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో అవినీతి వ్యవహారం నుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వ పెద్దలే సదరు ఉన్నతాధికారిని బదనాం చేసేందుకు సిద్ధపడినట్టు తెలుస్తున్నది. తెరవెనుక ఉండి వ్యవహారం చక్కబెట్టించి, కోట్లు కొల్లగొట్టి ఇప్పుడు జారుకునేందుకు సిద్ధమయ్యారని అధికారవర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తంగా టెండర్ల వ్యవహారం చిలికిచిలికి గాలివానగా మారుతున్నదని తెలుస్తున్నది. మంత్రులు పూర్తిగా టెండర్ల వ్యవహారం, కమీషన్ల పంచాయతీపైనే దృష్టి పెడుతున్నారని విమర్శలున్నాయి. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖల్లో పాలన పూర్తిగా గాడితప్పింది. ఇన్‌చార్జుల పాలనే కొనసాగుతున్నది. విద్యార్థులు, ఉద్యోగులకు సంబంధించి అనేక సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయి ఉన్నాయి. అదీగాక పలువురు ఉన్నతాధికారులు ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకోవడం పరిపాటిగా మారిందని ఆయా శాఖల ఉద్యోగులే ఆరోపిస్తున్నారు. ప్రమోషన్లు, పోస్టింగ్‌లలో అవినీతి రాజ్యమేలుతున్నదని విమర్శిస్తున్నారు. మంత్రులు సమీక్షలకే పరిమితమవుతున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని నిప్పులు చెరుగుతున్నారు. ప్రభుత్వ పెద్దలు కమీషన్ల పంచాయతీలోనే మునిగితేలుతూ శాఖల పర్యవేక్షణను పూర్తిగా గాలికివదిలేశారని మండిపడుతున్నారు.



వేములవాడలో బతుకమ్మ పండుగకు సర్వం సిద్ధం



-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ, వేములవాడ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను వేములవాడలో ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.. గురువారం వేములవాడ పట్టణంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సుమారు రూ.34 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో బతుకమ్మ పండుగ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్న సన్నిధిలో ఏడు రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లో తొమ్మిది రోజులపాటు, కొన్ని ప్రాంతాల్లో 11 రోజులపాటు బతుకమ్మ పండుగ జరుపుకుంటారని అన్నారు .వేములవాడలో ఏడు రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం వల్ల ఆడబిడ్డలకు పుట్టింట్లోనూ, మెట్టినింట్లోనూ బతుకమ్మ పండుగలో పాల్గొనే అవకాశం లభిస్తోందని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను ప్రతిష్ఠించి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఎలాంటి కీడు కలగకూడదని మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడుతూ నిమజ్జనం చేస్తారని చెప్పారు.ఈ పండుగ ఆడబిడ్డల పండుగ అని, మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడేందుకు పురుషులు వారికి తోడుగా నిలుస్తారని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగ ప్రకృతిని గౌరవించడం, పూలను ఆరాధించడం వంటి గొప్ప సందేశాన్ని అందిస్తుందని అన్నారు.

బతుకమ్మ నిమజ్జనోత్సవానికి వేలాది మంది మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో మూలవాగు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమం కోసం విశాలమైన ప్రదేశాన్ని సిద్ధం చేయడంతోపాటు, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. బతుకమ్మ గార్డెన్‌ను సైతం సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు .నిమజ్జనోత్సవానికి 35 వేల మందికి పైగా మహిళలు, భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో పోలీసు బందోబస్తుతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు గత వారం రోజులుగా శ్రమించి బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనోత్సవానికి వచ్చే మహిళలు, ఆడబిడ్డలందరికీ స్వాగతం పలుకుతున్నామని అన్నారు. బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏసీబీ వలలో వేములవాడ రూరల్ తహసీల్దార్

-రూ.8 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి.. ప్రైవేటు ఆపరేటర్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల

వ్యవసాయ భూమి గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసేందుకు రూ.8 వేలు లంచం తీసుకుంటూ వేములవాడ రూరల్ తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ అబూబకర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఆయనతో పాటు భూభారతి ప్రైవేటు ఆపరేటర్ సంకసాల అనిల్‌కుమార్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడి అత్తకు చెందిన వ్యవసాయ భూమిని బాధితుడి తండ్రి పేరుపై గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసేందుకు తహసీల్దార్ రూ.8 వేలు లంచం డిమాండ్ చేయగా,దీంతో బాధితుడు కరీంనగర్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

ఈ క్రమంలో గురువారం వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేటు ఆపరేటర్ అనిల్‌కుమార్ ద్వారా తహసీల్దార్ అబూబాకర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనిల్‌కుమార్ వద్ద నుంచి రూ.8 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు.

లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి తెలిపారు.



12 గంటల్లోనే పవన్ సింగ్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

టైల్స్ వర్క్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్.

డబ్బుల కోసమే హత్య చేసినట్లు పోలీసుల వెల్లడి.. రైల్వే స్టేషన్‌లో పట్టుకుని రిమాండ్‌కు తరలింపు.

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన టైల్స్ వర్క్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య కేసును పోలీసులు కేవలం 12 గంటల్లోనే ఛేదించారు. డబ్బుల కోసం తమతో కలిసి పనిచేస్తున్న టైల్స్ పనుల కూలీలే కాంట్రాక్టర్‌ను హత్య చేసి పరారైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా పేర్కొంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన జోగిందర్, శివమ్‌లను ప్రత్యేక పోలీసు బృందం రైల్వే స్టేషన్‌లో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసింది. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ మీడియా సమావేశం.

గురువారం ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ కత్తురోజు నాగేంద్రచారి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గొల్లపల్లి గ్రామంలో జరిగిన ఈ హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారు. సీఐ ఓ. వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులు పరారైన మార్గాలు, అందుబాటులో ఉన్న ఆధారాలపై దృష్టి సారించారు.

టైల్స్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పవన్ సింగ్ టైల్స్ వర్క్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. వివిధ ప్రాంతాల్లో నూతనంగా నిర్మిస్తున్న భవనాలకు టైల్స్ బిగించే పనులు చేపడుతూ, తన రాష్ట్రానికి చెందిన ఇతర



కూలీలను కూడా పనుల నిమిత్తం తీసుకువచ్చేవాడని తెలిసింది. ఈ క్రమంలో గొల్లపల్లి గ్రామంలో పనులు నిర్వహిస్తున్న సమయంలో పవన్ సింగ్ హత్యకు గురయ్యాడు.

గొల్లపల్లిలోని శాతవాహన కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన భవనానికి సంబంధించిన గదిలో ఈ ఘటన వెలుగుచూసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి, హత్య జరిగిన గది, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో కీలక ఆధారాలను సేకరించి దర్యాప్తు చేపట్టారు.

డబ్బుల కోసమే హత్య చేసినట్లు వెల్లడి.

పోలీసుల దర్యాప్తు ప్రకారం.. పవన్ సింగ్‌తో కలిసి పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూలీలు జోగిందర్, శివమ్ డబ్బుల కోసం ఈ హత్యకు పాల్పడినట్లు వెల్లడైంది. హత్య అనంతరం అక్కడి నుంచి పరారైన ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కేసును సవాలుగా తీసుకున్న సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం సాంకేతిక, ఇతర ఆధారాల సహాయంతో దర్యాప్తును ముమ్మరం చేసింది.ఈ క్రమంలో పరారీలో ఉన్న జోగిందర్, శివమ్‌లను రైల్వే స్టేషన్‌లో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియ పూర్తిచేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ నాగేంద్రచారి మీడియాకు వివరించారు.

పోలీసు బృందానికి డీఎస్పీ అభినందనలు.

హత్య జరిగిన కొద్ది గంటల్లోనే దర్యాప్తును వేగవంతం చేసి, 12 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ నాగేంద్రచారి అభినందించారు. ఈ కేసులో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందించేందుకు సిఫారసు చేస్తానని తెలిపారు.

గొల్లపల్లిలో టైల్స్ వర్క్ కాంట్రాక్టర్ పవన్ సింగ్ హత్య స్థానికంగా కలకలం రేపగా, పోలీసులు వేగంగా స్పందించి నిందితులను పట్టుకోవడంతో కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. మీడియా సమావేశంలో ఎల్లారెడ్డి పేట సి ఐ ఓ.వెంకటేష్,ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ ఎన్.రమేష్ గౌడ్,వీర్నపల్లి ఎస్ ఐ లక్ష్మణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురిలో చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖాన ప్రారంభం

జగిత్యాలలో 'శ్రీ శక్తి హాస్పిటల్'ను ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్!

బలగం టీవీ, జగిత్యాల/ధర్మపురి

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురిలో బస్తీ దవాఖానలు, ఆరోగ్య ఉపకేంద్రాల ఏర్పాటుతో పాటు, జగిత్యాలలో ప్రైవేట్ వైద్య రంగానికి వస్తున్న ఆదరణ అభినందనీయమని ఆయన అన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సదుపాయాలను, ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని మంత్రి పిలుపునిచ్చారు.

ధర్మపురిలో అభివృద్ధి పనుల ప్రారంభం

ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ రోడ్డు ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్క్, బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మిలతో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుకునేందుకు చిల్డ్రన్ పార్కులు, స్థానిక ప్రజలకు ఇళ్ల దగ్గరే ప్రాథమిక వైద్యం అందించేందుకు బస్తీ దవాఖానలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

అలాగే ధర్మపురిలో నూతన ఆరోగ్య ఉపకేంద్రం, ఓపెన్ జిమ్ మరియు తాగునీటి పైపులైన్లను కూడా లాంఛనంగా ప్రారంభించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా అధికారులు ఎల్లప్పుడూ పర్యవేక్షించాలని ఆదేశించారు.

జగిత్యాలలో 'శ్రీ శక్తి హాస్పిటల్' ప్రారంభం

మరోవైపు, జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో గర్ల్స్ జూనియర్ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ శక్తి హాస్పిటల్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్‌తో కలిసి ఆసుపత్రిని ప్రారంభించి, వైద్య రంగంలో అత్యాధునిక సేవలను అందించేందుకు ముందుకు వస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



విజేతలకు బహుమతుల అందజేత

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎట్లా ఎట్ల అంగడి బజార్లో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. వివిధ రంగులతో అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి మహిళలు " ఒక్కేసి పువ్వేసి చందమామ" అంటూ పాటలు పాడుతూ లయబద్ధంగా సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడారు. 150 మందికి పైగా మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకురాలు కదిరే రేణుక గౌడ్, ఆధ్వర్యంలో జరగగా ఇందులో కులేరి మౌనిక,ఆకారపు పుష్పలత,లాస్య, మమత,పద్మ, నందిని, షబానా, ఆకారం కవిత,తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కదిరే భాస్కర్ గౌడ్, యువ నాయకులు జావిద్, పరశురాములు, అరుట్ల సత్యంరెడ్డి, వట్టెల దేవయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అందంగా అలంకరించిన బతుకమ్మలకు ఐదుగురికి పట్టుచీరలు అందజేశారు. టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితక్క మెనీపేస్టో పాంచ జన్యం కావడంతో పాంచ జన్యం అక్షరాలతో ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్ అలంకరించిన బతుకమ్మ తెలంగాణ జాగృతి నేతలను ఆకట్టుకోగా ప్రత్యేకంగా వీడియో తీసి పార్టీ చీఫ్ కవితక్కకు పంపనున్నట్లు తెలంగాణ జాగృతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. ఒగ్గు రజిత యాదవ్ కు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యాయవాదులు కో-ఆపరేటివ్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్!

బలగం టీవీ, కరీంనగర్

న్యాయవాదుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ సేవలను లాయర్లందరూ పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ కోరారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో మ్యూచువల్ ఏయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టేషనరీ స్టోర్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరం

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.. న్యాయవాదులకు ఎంతో ప్రయోజనకరమైన కో-ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సొసైటీ సభ్యులు మరింత సమర్థవంతంగా పని చేసి, భవిష్యత్‌లో లాయర్లకు మరిన్ని మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గడ్డం లక్ష్మణ్, సెక్రెటరీ బెజ్జంకి శ్రీకాంత్, వైస్ చైర్మన్ చంద్రపాటి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ బొడ్ల గీతారాణి, కోశాధికారి సుంకే దేవకిషన్ తో పాటు పలువురు డైరెక్టర్లు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్


బలగం టీవీ, సైదాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అలాగే భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సైదాపూర్ మండల పరిధిలోని ఎలబోతారం (చింతలపల్లి) గ్రామంలోగల శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం

ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన వొడితల సతీష్ కుమార్, భవిష్యత్ కార్యాచరణ మరియు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన పునాదులు వేయాలని, నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం





పోరాటాలు చేయాలని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

సైదాపూర్ మండల బీఆర్ఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

సమావేశంలో భాగంగా సైదాపూర్ మండల బీఆర్ఎస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు: చల్మెడ రాజేశ్వర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి: పైడిపల్లి రవీందర్ గౌడ్ నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ నేతృత్వంలో మండలంలోని ప్రతీ గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో సైదాపూర్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వ్యాపారం.. రూ.50 వేల జరిమానా

ఎస్వీ మార్ట్ ఎలక్ట్రానిక్స్ అండ్ సూపర్ మార్కెట్‌పై మున్సిపల్ అధికారుల చర్యలు

బలగం టీవీ, మంథని

వ్యాపార లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న ఎస్వీ మార్ట్ ఎలక్ట్రానిక్స్ అండ్ సూపర్ మార్కెట్‌కు మంథని మున్సిపల్ అధికారులు గురువారం రూ.50 వేల జరిమానా విధించారు. మున్సిపాలిటీ నుంచి తప్పనిసరిగా పొందాల్సిన వ్యాపార లైసెన్స్ లేకుండానే సదరు సంస్థ గత రెండేళ్లుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయమై పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ లైసెన్స్ పొందకపోవడంతో జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ మాట్లాడుతూ.. మంథని మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాపార లైసెన్స్ పొందాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడంతోపాటు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వ్యాపారులందరూ అవసరమైన లైసెన్సులు పొందుతూ మున్సిపల్ నిబంధనలను పాటించాలని కోరారు.

నవంబర్‌లో భారత్‌లో నేపాల్ ప్రధాని పర్యటన

దౌత్య సంబంధాలు, సరిహద్దు వివాదాలపై కీలక చర్చలు!

బలగం టీవీ, కాఠ్మాండూ/న్యూఢిల్లీ



నేపాల్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎనిమిది నెలల తర్వాత, బాలేంద్ర షా (బాలెన్ షా) ఈ ఏడాది నవంబర్ మూడవ లేదా నాలుగో వారంలో భారతదేశంలో అధికారికంగా పర్యటించనున్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనకు ఇది తొలి అధికారిక ద్వైపాక్షిక విదేశీ పర్యటన కావడం గమనార్హం. మూడు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో ప్రతినిధుల స్థాయి చర్చలు నిర్వహించడంతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశం కానున్నారు.

రవాణా, విద్యుత్ ప్రాజెక్టులపై కీలక ఒప్పందాలు

ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య పలు కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు మరియు నూతన ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది:

అభివృద్ధి ప్రాజెక్టులు: భారతదేశం ఆర్థిక సహాయంతో నిర్మించిన పనౌతిలోని 'నేపాల్ పోలీస్ అకాడమీ', సునౌలీ సరిహద్దు సమీపంలోని 'భైరహవా సమగ్ర చెక్‌పోస్ట్' మరియు దార్చులా జిల్లాలోని వంతెనలను ఇరు దేశాల ప్రధానులు సంయుక్తంగా ప్రారంభించే అవకాశముంది.

జలవిద్యుత్ ప్రాజెక్టులు: నేపాల్‌లోని 750 మెగావాట్ల వెస్ట్ సేతి, 480 మెగావాట్ల ఫుకోట్ కర్ణాలి మరియు 450 మెగావాట్ల సేతి రివర్-6 జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో భారత ప్రభుత్వ రంగ సంస్థ ఎన్హెచ్‌పీసీ (NHPC) భాగస్వామ్యంపై విస్తృత చర్చలు జరగనున్నాయి.

కనెక్టివిటీ & మౌలిక వసతులు: సిలిగురి-ఝాపా పెట్రోలియం పైప్‌లైన్, దోఫారా చాందని చెక్‌పోస్ట్, అయోధ్యా-జనక్‌పూర్ రైల్వే లైన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రంగంలో నేపాల్‌కు భారత సహకారంపై ఇరు దేశాలు చర్చించనున్నాయి.

సరిహద్దు వివాదాలు, వరద పునర్నిర్మాణ సహాయం

సహకార ప్రాజెక్టులతో పాటు, ఇరు దేశాల మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాలపానీ-లిపులేఖ్ సరిహద్దు వివాదం, నేపాల్‌కి అదనపు వైమానిక మార్గాల (Air Routes) కేటాయింపు మరియు వ్యాపార వ్యత్యాసాల (Trade Imbalance) పరిష్కారంపై నేపాల్ ప్రధానంగా దృష్టి సారించనుంది.

అలాగే, గత ఆగస్టు నెలలో నేపాల్‌లో సంభవించిన వినాశకర వరదల సమయంలో భారత్ తక్షణమే స్పందించి 130 టన్నులకు పైగా సహాయక సామాగ్రిని, సహాయక బృందాలను పంపిన సంగతి తెలిసిందే. ఈ వరదల్లో ధ్వంసమైన రహదారులు, వంతెనలు మరియు విద్యుత్ కేంద్రాల పునర్నిర్మాణం కోసం భారత ప్రభుత్వం నుంచి రుణాలు, గ్రాంట్ల రూపంలో ఆర్థిక సాయాన్ని కాఠ్మాండూ కోరనుంది.

పీవోకేలో మానవ హక్కులపై భారత్ గళం

పాకిస్థాన్ దౌర్జన్యాలపై ఐరాస నివేదిక ఎప్పుడని ప్రశ్న!

బలగం టీవీ, న్యూయార్క్/న్యూఢిల్లీ



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కనీస మానవ హక్కులు కరువై అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర దుస్థితిపై భారతదేశం ఐక్యరాజ్యసమితి వేదికగా మరోసారి గళమెత్తింది. పీవోకేలో జరుగుతున్న అణచివేత, భద్రతా బలగాల అక్రమాలు మరియు ఇంటర్నెట్ ఆంక్షలపై పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం (OHCHR) ఎప్పుడు నివేదిక విడుదల చేస్తుందని భారత్ సూటిగా ప్రశ్నించింది.

ఐక్యరాజ్యసమితి సాధారణ సభలోని మూడో కమిటీ 81వ సమావేశంలో భారత శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ అనుజ్ స్వరూప్ పాల్గొని ప్రసంగించారు. పీవోకేతో పాటు ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, రావలకోట్ ప్రాంతాల్లో ప్రజల ప్రాథమిక హక్కుల పునరుద్ధరణపై పాకిస్థాన్ ప్రభుత్వం వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.

భద్రతా బలగాల హత్యలపై విచారణ, నాయకులకు న్యాయ సహాయం

పీవోకేలో నిరసనలు తెలిపిన సాధారణ ప్రజలపై భద్రతా బలగాలు జరిపిన కాల్పులు, హత్యలపై వెంటనే సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరపాలని గతంలో ఐరాస కోరిన విషయాన్ని అనుజ్ స్వరూప్ గుర్తుచేశారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీకి చెందిన అరెస్టయిన నాయకులకు న్యాయవాదులను కలిసే అవకాశం, కుటుంబ సభ్యులతో మాట్లాడే వెసులుబాటు కల్పించాల్సి ఉండగా.. పాకిస్థాన్ ప్రభుత్వం దీనిపై తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. డిజిటల్ హక్కులను కాలరాస్తూ విధించిన ఇంటర్నెట్ ఆంక్షలను వెంటనే ఎత్తివేసి, ప్రజలతో అర్థవంతమైన రాజకీయ చర్చలు జరపాలని స్పష్టం చేశారు.

ఐరాస ద్వంద్వ ప్రమాణాలపై భారత్ అసంతృప్తి

మానవ హక్కుల పరిరక్షణ విషయంలో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం అనుసరిస్తున్న నిష్పక్షపాత వైఖరిపై భారత్ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని ప్రాంతాల్లో జరిగే చిన్న సంఘటనలపై సైతం తీవ్రంగా స్పందించే సంస్థలు, మరికొన్ని చోట్ల తీవ్ర స్థాయిలో జరుగుతున్న హింసపై మౌనం వహించడం సరికాదని విమర్శించారు. ఇటువంటి పక్షపాత మరియు ద్వంద్వ ప్రమాణాల వల్ల అంతర్జాతీయ సంస్థలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతుందని హెచ్చరించారు.

జమ్ముకశ్మీర్, లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగం

మహాత్మా గాంధీ బోధించిన అహింస, సమానత్వం సూత్రాలే భారత రాజ్యాంగానికి మూలస్తంభాలని ఈ సందర్భంగా భారత్ పునరుద్ఘాటించింది. జమ్ముకశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల ప్రజలకు దేశంలోని ఇతర పౌరులతో సమానంగా రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కులు అందుతున్నాయని, ఈ ప్రాంతాలు ఎప్పటికీ భారతదేశంలో విడదీయరాని అంతర్భాగాలేనని ఫస్ట్ సెక్రటరీ అనుజ్ స్వరూప్ స్పష్టం చేశారు. మానవ హక్కుల మండలిలో బాధ్యతాయుత సభ్యదేశంగా భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

అమెరికా చరిత్రలో తప్పు వైపు నిలుస్తోంది





డొనాల్డ్ ట్రంప్‌పై జెలెన్‌స్కీ తీవ్ర ఆగ్రహం!

బలగం టీవీ, కీవ్/వాషింగ్టన్


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రష్యా నుంచి డీజిల్ కొనుగోలు చేయడానికి ట్రంప్ ఒప్పందం కుదుర్చుకోవడాన్ని ఆయన ఘాటుగా తప్పుబట్టారు. ఈ నిర్ణయంతో అమెరికా చరిత్రలో తప్పు వైపు నిలబడుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ టీవీ కార్యక్రమం 'పియర్స్ మోర్గాన్ అన్ సెన్సార్డ్'లో ఇచ్చిన ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ ఈ విషయాలను వెల్లడించారు.


కీలక భాగస్వామి మద్దతు కోల్పోతున్నామనే ఆవేదన

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ చేసుకున్న డీజిల్ ఒప్పందంపై జెలెన్‌స్కీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిణామం వల్ల తమకు అత్యంత కీలకమైన భాగస్వామి అయిన అమెరికా మద్దతును ఉక్రెయిన్ కోల్పోతోందనే భావన కలుగుతోందని వాపోయారు. ట్రంప్‌కు సలహాలు ఇచ్చేవారు ఆయనను తప్పుదు మార్గంలో నడిపిస్తున్నారని, ఆయనను ఎవరు ప్రభావితం చేస్తున్నారో తెలియదు కానీ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయం మాత్రం సరైనది కాదని మండిపడ్డారు. తటస్థంగా ఉండాలనుకుంటే ఇరుపక్షాలకు సమాన దూరంలో ఉండాలని, అంతేగానీ ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు.

ఇంధన కాల్పుల విరమణకు మద్దతు.. రష్యా ఉల్లంఘన

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను నిలిపివేసే ప్రతిపాదనకు (ఎనర్జీ సీజ్‌ఫైర్) తాము మద్దతు ఇస్తున్నామని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. రాబోయే శీతాకాలాన్ని తట్టుకుని ప్రజల ప్రాణాలను, మౌలిక సదుపాయాలను కాపాడుకోవడం ఉక్రెయిన్‌కు అత్యంత కీలకమని తెలిపారు. అయితే, ట్రంప్ ఇంధన కాల్పుల విరమణ ప్రకటన చేసిన కొద్ది గంటల్లోనే రష్యా దానిని ఉల్లంఘించిందని ఆరోపించారు. కీవ్, ఖార్కివ్‌లలోని విద్యుత్ కేంద్రాలు, గ్యాస్ స్టేషన్లపై రష్యా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడటంతో సుమారు 6 లక్షల మందికి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని జెలెన్‌స్కీ వెల్లడించారు.





అమెరికాలో హిందూ దేవాలయంపై దాడులకు కుట్ర

19 ఏళ్ల ఉగ్ర ఉన్మాది అరెస్ట్!

బలగం టీవీ, చికాగో/వాషింగ్టన్

అమెరికాలోని ఇల్లినోయ్ రాష్ట్రంలో ఉన్న అరోరా ప్రాంతంలోని ఓ హిందూ దేవాలయంపై భారీ సామూహిక కాల్పులకు (మాస్ షూటింగ్) కుట్ర పన్నిన 19 ఏళ్ల శ్వేతజాత్యాహంకార యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పాలటైన్ ప్రాంతానికి చెందిన అలెజాండ్రోస్ పపోరాకిస్‌గా గుర్తించారు. నవరాత్రి ఉత్సవాల వేళ ఈ కుట్ర వెలుగుచూడటంతో ప్రవాస భారతీయులు, హిందూ సమాజం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి.

రైఫిల్ జామ్ కావడంతో తృటిలో తప్పిన ప్రాణనష్టం

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 11న అరోరాలోని ఒక ప్రధాన హిందూ దేవాలయంలో రద్దీగా ఉన్న సమయంలో దాడి చేసేందుకు నిందితుడు పక్కా ప్రణాళికతో వెళ్లాడు. అయితే, ఎఆర్ స్టైల్ రైఫిల్ హఠాత్తుగా జామ్ కావడంతో అతడు కాల్పులు జరపలేకపోయాడు. అనంతరం అక్కడి నుంచి తప్పించుకుని తన సహోద్యోగికి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలపగా, వారు వెంటనే అప్రమత్తమై మౌంట్ ప్రాస్పెక్ట్ పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పాలటైన్ పోలీసులు నిందితుడు ఇల్లు దాటి బయటకు వస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు.

ఇంట్లో లభించిన ఆయుధాలు, జాత్యాహంకార లేఖ

నిందితుడి ఇంట్లో నిర్వహించిన సోదాల్లో పోలీసులు ఏఆర్-స్టైల్ రైఫిల్, 300 రౌండ్లకు పైగా తూటాలు, లోడెడ్ మ్యాగజైన్లు, బాడీ ఆర్మర్ ధరించిన టాక్టికల్ వెస్ట్ మరియు నాజీ గుర్తులు ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అతడి వద్ద "అరోరా షూటర్స్ మేనిఫెస్టో" పేరిట ఉన్న 8 పేజీల పత్రాన్ని పరిశీలించగా, అందులో దక్షిణాసియా వాసులు, ముఖ్యంగా భారతీయ సంతతి వారిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర జాత్యాహంకార, ఉన్మాద వ్యాఖ్యలు చేసినట్లు అధికారులు గుర్తించారు.

కోర్టులో హాజరు.. తీవ్ర దిగ్భ్రాంతి

బుధవారం కుక్ కౌంటీ కోర్టులో నిందితుడిని హాజరుపరచగా, న్యాయమూర్తి అతడికి బెయిల్ నిరాకరిస్తూ జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ కేసు తదుపరి విచారణను అక్టోబర్ 30కి వాయిదా వేశారు. ఎఫ్‌బీఐ (FBI) సాయంతో పోలీసులు ఈ తీవ్రవాద కుట్రపై లోతైన దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనపై స్పందించిన హిందూ అమెరికన్ ఫౌండేషన్ (HAF).. సకాలంలో స్పందించి ముప్పును తప్పించిన రక్షక దళాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రార్థనా స్థలాల వద్ద అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరింది.

చైనా ఆయుధాలతో పాకిస్థాన్ ఆర్మీ విన్యాసాలు

సరిహద్దుల్లో ఉమ్మడి సైనిక విన్యాసాల ప్రారంభం!

బలగం టీవీ, బీజింగ్



చైనా, పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సహకారం మరింత బలపడుతోంది. షిన్‌జియాంగ్ యుగూర్ అటానమస్ రీజియన్‌లోని కోర్లా శిక్షణ కేంద్రంలో గురువారం 'కారాకోరం 2026' పేరుతో ఇరు దేశాల రక్షక దళాలు ఉమ్మడి సైనిక విన్యాసాలను ప్రారంభించాయి. ఇరు దేశాల ఆర్మీ విభాగాల మధ్య ఇటువంటి తొలి ఉమ్మడి కౌంటర్-టెర్రరిజం శిక్షణా విన్యాసాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

పూర్తిగా చైనా ఆయుధాలతోనే శిక్షణ

ఈ సైనిక విన్యాసాలలో విశేషమేమిటంటే.. పాకిస్థాన్ ఆర్మీ దళాలు కూడా పూర్తిగా చైనా సైన్యం అందించిన అత్యాధునిక ఆయుధాలు, సైనిక రవాణా వాహనాలను ఉపయోగిస్తున్నాయి.

ఆధునిక ఆయుధ సంపత్తి: టైప్ 191 రైఫిళ్లు, టైప్ 201 స్నైపర్ మెషిన్ గన్లు, టైప్ 11 ఆర్మోర్డ్ అసాల్ట్ వాహనాలు, టైప్ 08 ఇన్ఫాంట్రీ ఫైటింగ్ వాహనాలతో పాటు ఆర్టిలరీ, అన్‌మ్యాన్డ్ మరియు యాంటీ-అన్‌మ్యాన్డ్ (డ్రోన్, యాంటీ-డ్రోన్) సిస్టమ్‌లను ఇందులో ఉపయోగిస్తున్నారు.

భవిష్యత్ కొనుగోళ్లకు సంకేతం: విన్యాసాల్లో ఉపయోగించిన మీడియం-వెయిట్ వీల్డ్ వాహనాలు ఎత్తైన పర్వత ప్రాంతాలలో త్వరగా కదిలేందుకు అనువుగా ఉంటాయని, పాకిస్థాన్ ఈ ఆయుధ వ్యవస్థలను పూర్తిగా ఉపయోగించడం వల్ల రాబోయే రోజుల్లో వీటిని చైనా నుంచి కొనుగోలు చేసే అవకాశం ఉందని సైనిక విశ్లేషకులు భావిస్తున్నారు.

వ్యూహాత్మక ప్రాధాన్యత మరియు భారత సరిహద్దు ప్రభావం

భారత సరిహద్దుకు సమీపంలో ఉన్న హిమాలయ పర్వత శ్రేణులు మరియు ఎత్తైన వ్యూహాత్మక ప్రాంతాలలో కౌంటర్ టెర్రరిజం, లాంగ్-రేంజ్ స్నైపింగ్, డ్రోన్ ఆపరేషన్లపై ఇరు దేశాలు దృష్టి సారించాయి. పాకిస్థాన్ ముష్కర మూకల ఏరివేతలో చైనాకు సాంకేతిక సహాయం అందించనుండగా, ఉగ్రవాద నిరోధక అనుభవాన్ని పాకిస్థాన్ చైనాతో పంచుకోనుంది.

ప్రస్తుతం పాకిస్థాన్ సైన్యానికి అవసరమైన ఆయుధాలలో దాదాపు 80 శాతానికి పైగా చైనానే సరఫరా చేస్తుండగా, ఈ ఉమ్మడి విన్యాసాల ద్వారా ఇరు దేశాల దళాల మధ్య పరస్పర అవగాహన, భాగస్వామ్యం మరింత తీవ్రమవుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



పాఠశాల పైకప్పు కూలి 34 మంది విద్యార్థులు, ఉపాధ్యాయురాలు మృతి!

బలగం టీవీ, పెషావర్

పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్ రాజధాని పెషావర్‌లో గురువారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ పాఠశాల భవనం పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో 34 మంది చిన్నారులతో పాటు ఒక ఉపాధ్యాయురాలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 20 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.

ఇరుకైన సందులు.. నాసిరకం నిర్మాణం

పెషావర్‌లోని ఇరుకైన వీధులు కలిగిన దిర్ కాలనీలోని 'అల్-ఖైర్' పాఠశాలలో ఈ దుర్ఘటన జరిగింది. మూడంతస్తుల ఈ భవనం పైభాగంలో తరగతులు జరుగుతుండగా పైకప్పు కూలిపడింది. భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా, నాసిరకం మెటీరియల్‌తో నిర్మించినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో పాఠశాల నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీధులు చాలా ఇరుకుగా ఉండటంతో రెస్క్యూ వాహనాలు చేరుకోవడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితి

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారులను స్థానిక 'లేడీ రీడింగ్ ఆసుపత్రి'కి మరియు నసీరుల్లా ఖాన్ బాబర్ మెమోరియల్ ఆసుపత్రికి తరలించారు. మరణించిన మరియు గాయపడిన చిన్నారులందరూ 13 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారేనని అధికారులు ధృవీకరించారు. పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు.

గాజాలోకి వాణిజ్య సరుకుల ప్రవేశం నిలిపివేత



ఇజ్రాయెల్ సంచలన నిర్ణయం!

బలగం టీవీ, జెరూసలేం

యుద్ధంతో తీవ్రంగా దెబ్బతిన్న గాజా ప్రాంతంలోకి వాణిజ్య సరుకుల (Commercial Goods) ప్రవేశాన్ని నిలిపివేస్తున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ విభాగం 'కోగాట్' (COGAT) ప్రకటించింది. శీతాకాలం సమీపిస్తున్న తరుణంలో ఆహారం, నిత్యావసర సరుకుల సరఫరాపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది.

పరస్పర ఆరోపణలు, పన్ను వివాదం

గాజా వ్యాపారులపై హమాస్ భారీగా పన్నులు విధిస్తూ వేధింపులకు గురిచేస్తోందని, వారి విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే ఈ ఆరోపణలను గాజా ప్రైవేట్ ట్రక్కుల యూనియన్ ప్రతినిధి నహెద్ షెహైబర్ ఖండించారు. ఇజ్రాయెలే స్వయంగా ఈ ఆంక్షలను విధించిందని, వ్యాపారులపై సాకుగా చూపిస్తోందని విమర్శించారు.

మరోవైపు, గాజా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతి ట్రక్కుపై 10,000 షెకెళ్ల (సుమారు 3,226 డాలర్లు) పన్ను వసూలు చేస్తోందని, కానీ అది పన్ను కాదని, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల కోసం సేకరిస్తున్న విరాళమని అంతర్గతంగా స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

శరణార్థులపై తీవ్ర ప్రభావం

సుమారు 20 లక్షల జనాభా ఉన్న గాజా ప్రాంతానికి రోజువారీ అవసరాల కోసం కనీసం 250 ట్రక్కుల సరుకులు అవసరమవుతాయని అంచనా. వాణిజ్య సరుకుల నిలిపివేత వల్ల మార్కెట్లలో ధరలు విపరీతంగా పెరిగి, ఆహార కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదముందని నార్వేజియన్ రెఫ్యూజీ కౌన్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. సహాయక సంస్థల సరుకుల రవాణాను పెంచడానికి అనుమతిస్తారా లేదా అనే దానిపై ఇజ్రాయెల్ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు.

బౌద్ధ మతనేత విడుదలకు భిక్షువుల ఆందోళన

శ్రీలంక అధ్యక్ష కార్యాలయం వద్ద వందలాది మంది ప్రదర్శన

బలగం టీవీ, కొలంబో



శ్రీలంకలో జైలు శిక్ష అనుభవిస్తున్న బౌద్ధ మతనేత గలగొడఅత్తే జ్ఞానసారను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బౌద్ధ భిక్షువులు గురువారం అధ్యక్ష కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. క్యాండీలోని పవిత్ర టూత్ ఆలయం నుంచి ప్రారంభమైన ఆరు రోజుల నిరసన పాదయాత్ర కొలంబోలోని అధ్యక్ష కార్యదర్శి కార్యాలయం వద్ద ముగిసింది.

బోడు బల సేన బౌద్ధ జాతీయవాద సంస్థకు 2012 నుంచి నాయకత్వం వహిస్తున్న జ్ఞానసార.. ముస్లిం మైనారిటీల పట్ల చేసిన వ్యాఖ్యలతో గతంలో విమర్శలు ఎదుర్కొన్నారు. 2010లో అదృశ్యమైన జర్నలిస్టు కేసులో ఆయన కోర్టు విచారణకు అంతరాయం కలిగించడంతో పాటు, అదృశ్యమైన జర్నలిస్టు భార్యను బెదిరించినందుకు 2018లో కోర్టు ధిక్కరణ కింద ఆరేళ్ల జైలు శిక్ష విధించారు. అయితే, 2019లో అప్పటి అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన క్షమాభిక్ష ఇవ్వడంతో ఏడాది లోపే జైలు నుంచి విడుదలయ్యారు. తాజాగా ఆ క్షమాభిక్షను సుప్రీంకోర్టు రద్దు చేయడంతో మిగిలిన శిక్ష అనుభవించేందుకు గతవారం తిరిగి జైలుకు వెళ్లారు. జ్ఞానసారను విడుదల చేయడంతో పాటు, కోర్టుకు హాజరయ్యే సమయంలో బౌద్ధ భిక్షువుల వస్త్రాలు ధరించేందుకు అనుమతించాలని నిరసనకారులు కోరారు.భిక్షువులను కోర్టుకు తీసుకెళ్లేటప్పుడు వారి సంప్రదాయ వస్త్రాలు ధరించేందుకు అనుమతించాలని అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే నియమించిన ప్రత్యేక కమిటీ సిఫారసు చేసింది. జైళ్లలో భిక్షువుల పట్ల వ్యవహరించాల్సిన విధానాలపై ఈ కమిటీ సమీక్ష చేపట్టింది.

భారత మహిళల క్రికెట్‌లో నూతన అధ్యాయం



పూర్తిస్థాయి కెప్టెన్‌గా స్మృతి మంధాన.. నేడే జింబాబ్వేతో తొలి టీ20!

బలగం టీవీ, చెన్నై/రాయ్‌పూర్

భారత మహిళల క్రికెట్ జట్టులో సరికొత్త శకం ప్రారంభం కాబోతోంది. ఆల్-ఫార్మాట్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన నాయకత్వంలో టీమిండియా జింబాబ్వేతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సమాయత్తమైంది. శుక్రవారం రాయ్‌పూర్‌లోని షాహిద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో భారత్-జింబాబ్వే జట్ల మధ్య మొదటి టీ20 మ్యాచ్ జరగనుంది. ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

మిడిలార్డర్ వైఫల్యం, నాయకత్వ బాధ్యతలు

ఏషియన్ కప్, ఆసియా క్రీడల్లో స్వర్ణాలు సాధించినప్పటికీ, భారత జట్టు ప్రదర్శనలో కొన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కెప్టెన్ స్మృతి మంధాన పేర్కొంది. ముఖ్యంగా పవర్ ప్లే అనంతరం మిడిలార్డర్ బ్యాటర్లు (4 నుంచి 7వ స్థానాల వారు) ఆశించిన స్థాయిలో పరుగులు సాధించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

మంధానకు ద్విపాత్రాభినయం: స్వయంగా తన అద్భుతమైన బ్యాటింగ్ ఫామ్‌ను కొనసాగిస్తూనే, మిడిలార్డర్ నుంచి మెరుగైన ప్రదర్శన రాబట్టేలా వ్యూహాలు రచించడం స్మృతికి అతిపెద్ద సవాలుగా మారింది.

హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రదర్శనపై నిఘా: కెప్టెన్సీ భారం నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్, తన కీలకమైన 4వ స్థానంలో వేగంగా పరుగులు సాధించి తుది జట్టులో స్థానాన్ని పదిలపరుచుకోవాల్సి ఉంది.

యువ రక్తం, గాయాల సమస్య: గాయం కారణంగా రోడ్రిగ్స్ దూరమవ్వడంతో జి. కమలిని, అనుష్క శర్మ, నిక్కీ ప్రసాద్‌లలో ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో బౌలింగ్ విభాగంలో రేణుకా సింగ్, అభినవ్ కౌర్, కాష్వీ గౌతమ్‌లు గాయాల నుంచి కోలుకుంటుండగా, కొత్త స్పిన్నర్లు శ్రీ చరణి, ప్రేమా రావత్‌లపై భారం పడనుంది.

పొట్టి ఫార్మాట్‌లో భారత్ లక్ష్యం

వచ్చే ఏడాది స్వదేశంలో జరగనున్న 'మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ'ని దృష్టిలో ఉంచుకుని జట్టులోని లోపాలను సరిదిద్దుకోవడంపై మంధాన దృష్టి సారించింది. ఫీల్డింగ్ లోపాలను సరిదిద్దడంతో పాటు, కంటెండర్ల స్థాయి నుంచి నిలకడైన విజేతలుగా మారడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది.

మరోవైపు ఇటీవల వెస్టిండీస్‌పై తొలిసారి వన్డే విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ఉన్న జోసెఫైన్ కోమో నేతృత్వంలోని జింబాబ్వే జట్టు, భారత్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

జట్లు (అంచనా):

భారత్: స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ (వైస్ కెప్టెన్), హర్మన్‌ప్రీత్ కౌర్, నికి ప్రసాద్, అనుష్క శర్మ, రిచా ఘోష్, జి కమలిని, దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణి, అరుంధతి రెడ్డి, జింతిమణి కలిత, మిన్ను మణి.

జింబాబ్వే: జోసెఫైన్ కోమో (కెప్టెన్), బిలవ్డ్ బిజా, చిపో ముగేరి-తిరిపానో, కెలిస్ ఎన్థోవు, మిషెల్ మావుంగా, ఫ్రాన్సిస్కా చిపారే, మోడెస్టర్ ముపాచిక్వా తదితరులు

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పూనమ్ రౌత్!

బలగం టీవీ, ముంబై

భారత మహిళల క్రికెట్ జట్టు సీనియర్ టాప్-ఆర్డర్ బ్యాటర్ పూనమ్ రౌత్ అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. 37 ఏళ్ల పూనమ్ రౌత్ గురువారం తన ఇన్‌స్టాగ్రామ్ పే వేదికగా ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.

క్రికెట్ ప్రస్థానం మరియు గణాంకాలు

2009 నుంచి 2021 మధ్యకాలంలో భారత్ తరఫున సుదీర్ఘకాలం పాటు ప్రాతినిధ్యం వహించిన పూనమ్ రౌత్.. దేశం తరఫున అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆమె కెరీర్ వివరాలు పరిశీలిస్తే:

అంతర్జాతీయ మ్యాచ్‌లు: భారత్ తరఫున 4 టెస్టులు, 73 వన్డేలు, 35 టీ20 మ్యాచ్‌లు ఆడారు.

వన్డే క్రికెట్‌లో స్థిరమైన ప్రదర్శన కనబరిచిన ఆమె, భారత మహిళల జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

భావోద్వేగ వీడ్కోలు సందేశం

రిటైర్మెంట్ ప్రకటన సందర్భంగా పూనమ్ రౌత్ మాట్లాడుతూ.. "ఎంతో ఆలోచించి, సమీక్షించుకున్న తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో అత్యున్నత గౌరవం. క్రికెట్ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు, అది నా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దింది. టీమిండియా జెర్సీ ధరించిన ప్రతీసారీ అపారమైన గర్వాన్ని, కృతజ్ఞతను అనుభవించాను" అని పేర్కొన్నారు.

తన తొలి దశలో తనకు అండగా నిలిచిన ముంబై క్రికెట్ అసోసియేషన్ (MCA)కు, తన కెరీర్‌కు మద్దతుగా నిలిచిన సహచర ఆటగాళ్లు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు మరియు అభిమానులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మణిపూర్ ఘన విజయం..

పంజాబ్ - బెంగాల్ మ్యాచ్ డ్రా!

హాకీ జాతీయ ఛాంపియన్‌షిప్:

బలగం టీవీ, హైదరాబాద్

ఝాన్సీ హాకీ ఇండియా సీనియర్ మెన్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్ డివిజన్ 'ఎ' మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. పోటీల్లో భాగంగా గురువారం జరిగిన ఆరో రోజు పూల్ మ్యాచ్‌లలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మణిపూర్ జట్లు అద్భుత విజయాలు సాధించగా.. పంజాబ్ - బెంగాల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

మ్యాచ్‌ల వివరాలు:

ఉత్తరప్రదేశ్ ఘన విజయం: పూల్ 'సి' మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు 5-0 గోల్స్ తేడాతో చండీగఢ్‌ను చిత్తు చేసింది. యూపీ తరఫున అజిత్ యాదవ్ అద్భుతమైన హ్యాట్రిక్ సాధించగా, శారదా నంద్ తివారీ, మొహమ్మద్ హారిస్ తలా ఒక గోల్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

మధ్యప్రదేశ్ ఉత్కంఠ విజయం: పూల్ 'బి'లో మధ్యప్రదేశ్ 4-2 గోల్స్ తేడాతో పుదుచ్చేరిపై విజయం సాధించింది. చివరి నిమిషంలో అర్జున్ శర్మ (రెండు గోల్స్), కెప్టెన్ యూసుఫ్ అఫాన్ చెలరేగడంతో ఎంపీ విజయం సాధించింది. పుదుచ్చేరి తరఫున పి. మహేంద్రన్, ఐ.ఇ. పలంగప్ప గోల్స్ చేశారు.

మణిపూర్ జోరు: పూల్ 'డి' మ్యాచ్‌లో మణిపూర్ 5-2 గోల్స్ తేడాతో ఢిల్లీని ఓడించింది. మణిపూర్ ఆటగాళ్లు సిరిల్ లుగున్ (రెండు గోల్స్), తాలెం ప్రియోబర్త, విజయ్ కుమార్, కింగ్సన్ సింగ్ గోల్స్ సాధించి జట్టుకు భారీ విజయాన్ని అందించారు. ఢిల్లీ తరఫున ధీరజ్ వత్స, ప్రదీప్ గోల్స్ చేశారు. వరుసగా రెండు మ్యాచ్‌లలోనూ ఢిల్లీ పరాజయం పాలైంది.

పంజాబ్ - బెంగాల్ డ్రా: పూల్ 'ఎ'లో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో పంజాబ్, బెంగాల్ జట్లు 1-1 గోల్తో సమంగా నిలిచాయి. పంజాబ్ తరఫున ఉజ్వల్ సింగ్, బెంగాల్ తరఫున కిషోర్ లక్రా గోల్స్ సాధించారు.

రొనాల్డో నాజారియోతో కేంద్ర మంత్రి రక్షా ఖడ్సే కీలక చర్చలు!



భారతదేశంలో ఫుట్‌బాల్, క్రీడల అభివృద్ధిపై ...

బలగం టీవీ, న్యూఢిల్లీ

భారతదేశంలో క్రీడా రంగాన్ని మరింత ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్, మాజీ ఆటగాడు రొనాల్డో నాజారియో న్యూఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో దేశంలో ఫుట్‌బాల్ భవిష్యత్తు, గ్రామీణ స్థాయి మౌలిక వసతుల కల్పనపై విస్తృతంగా చర్చించారు.

ప్రతిభను వెలికితీసేందుకు ప్రణాళికలు

భారతీయ యువతలో ఉన్న అపారమైన క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి నాణ్యమైన మరియు పోటీతత్వంతో కూడిన ఫలితాలను అందించే ప్రణాళికలపై ఇద్దరూ చర్చించారు. బ్రెజిల్‌లో అనుసరిస్తున్న విజయవంతమైన కోచింగ్ పద్ధతులు, యువజన అకాడమీలు మరియు గ్రామీణ స్థాయి ఫుట్‌బాల్ అభివృద్ధి విధానాలను భారత్‌లో ఏ విధంగా అమలు చేయవచ్చనే అంశంపై రొనాల్డో తన అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు.

'ఖేలో ఇండియా' మరియు 'అస్మిత' లీగ్స్ పాత్ర

భారతదేశంలో క్రీడా సౌకర్యాలకు, నాణ్యమైన శిక్షణకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఖేలో ఇండియా' పథకం అలాగే 'అస్మిత' (ASMITA) లీగ్స్ గురించి మంత్రి రక్షా ఖడ్సే వివరించారు. ఈ సమావేశంలో భాగంగా రొనాల్డో నాజారియో కేంద్ర మంత్రికి ఐకానిక్ బ్రెజిల్ నంబర్ '9' జెర్సీని బహుకరించారు. భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి, దేశంలో ఫుట్‌బాల్ మరియు ఇతర క్రీడలకు నూతన అవకాశాలను సృష్టించడానికి ఈ సమావేశం దోహదపడుతుందని రొనాల్డో ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత బ్యాటర్లు బాధ్యతారాహిత్యంగా ఆడారు

టీమిండియా ఓటమిపై సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి!

బలగం టీవీ, హైదరాబాద్

ఉప్పల్ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 24 పరుగుల తేడాతో ఓటమి పాలవ్వడంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ లక్ష్య ఛేదనలో భారత బ్యాటింగ్ ఆర్డర్ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందని ఆయన స్పష్టం చేశారు. మ్యాచ్ అనంతరం ఒక క్రీడా ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. బ్యాటర్లు తమ బాధ్యతను గుర్తించకపోతే జట్టు విజయాలు సాధించడం కష్టమని హెచ్చరించారు.

బ్యాటింగ్ వైఫల్యంపై గవాస్కర్ ఘాటు వ్యాఖ్యలు

248 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓపెనర్ సంజు శాంసన్ (23 బంతుల్లో 56) అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడని, అయితే మిగతా బ్యాటర్లు దానిని సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని గవాస్కర్ మండిపడ్డారు. ఛేజింగ్ విధానం మారాలి: "బ్యాటింగ్ యూనిట్ మరింత బాధ్యత చూపించాలి. వరుసగా రెండుసార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా ఇటువంటి పిచ్‌లపై బ్యాటింగ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాలి. కానీ ఈ మ్యాచ్‌లో అది పూర్తిగా కొరవడింది."

విఫలమైన కీలక బ్యాటర్లు: సంజు మంచి పునాది వేసినా, అభిషేక్ శర్మ తన స్థాయికి తగ్గట్టు ఆడకుండా పేలవమైన షాట్‌తో అవుటయ్యాడని విమర్శించారు. అలాగే ఇషాన్ కిషన్, బౌలర్ కీమో పాల్ వేసిన ఉచ్చులో పడ్డాడని, శ్రేయస్ అయ్యర్ సెంచరీ చేసినప్పటి నుంచి ఆశించిన స్థాయిలో రాణించడం లేదని గవాస్కర్ వేలెత్తి చూపారు.

బౌలర్లకు మద్దతు.. షాయ్ హోప్‌పై పూజారా ప్రశంసలు

భారత యువ బౌలింగ్ విభాగానికి గవాస్కర్ మద్దతుగా నిలిచారు. బౌలర్లు అంతర్జాతీయ క్రికెట్‌కు కొత్తవారని, పరుగులు సమర్పించుకున్నప్పుడే వారు నేర్చుకుంటారని, కాబట్టి బౌలర్లను మాత్రమే తప్పుపట్టలేమని అభిప్రాయపడ్డారు.

మరోవైపు, భారత మాజీ క్రికెటర్ ఛెతేశ్వర్ పూజారా వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ (50 బంతుల్లో 102 నాటౌట్) ఇన్నింగ్స్‌ను ప్రశంసించారు. హోప్ గుడ్డిగా సిక్సర్లు కొట్టకుండా మైదానంలో ఖాళీలను ఎంచుకుంటూ ప్రమాద రహితంగా పరుగులు సాధించాడని, స్పిన్నర్లను ఎదుర్కొనే క్రమంలో అతడు చూపిన స్పష్టత అద్భుతమని పూజారా పేర్కొన్నారు.



కుల్‌దీప్ యాదవ్‌ను పక్కనబెట్టడం కామన్ సెన్స్ లేకపోవడమే

టీమిండియా మేనేజ్‌మెంట్‌పై అశ్విన్ మండిపాటు!

బలగం టీవీ, హైదరాబాద్

వెస్టిండీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు ఓటమి పాలైన అనంతరం, టీమిండియా మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలపై భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్టార్ ఛాతిమన్ అశ్విన్/లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించడం ఏమాత్రం వివేకవంతమైన నిర్ణయం కాదని, ఇందులో కనీస కామన్ సెన్స్ కూడా లేదని విమర్శించారు.

తన యూట్యూబ్ ఛానెల్ 'ఆష్ కి బాత్' (Ash ki Baat) లో మాట్లాడిన అశ్విన్, మేనేజ్‌మెంట్ వైఖరిని తప్పుబడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు:

విండీస్ బ్యాటర్ల బలహీనత: "వెస్టిండీస్ బ్యాటర్లు కుల్‌దీప్ యాదవ్ వేసే గూగ్లీలు, లెగ్‌స్పిన్‌లను సరిగ్గా అంచనా వేయలేక ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి సమయంలో జట్టులో అతని స్థానంలో వేరే వారిని తీసుకోవడం సరైన నిర్ణయం కాదు. కుల్‌దీప్ జట్టులో ఉండి ఉంటే ప్రత్యర్థి స్కోరులో కనీసం 15 నుండి 20 పరుగులు తగ్గించగలిగేవాడు."

ఒక్క మ్యాచ్ ప్రదర్శన ఆధారంగా వేటు తప్పు: రెండో టీ20లో కుల్‌దీప్ 53 పరుగులు సమర్పించుకున్నాడనే నెపంతో అతనిపై వేటు వేసి, రాంచీ మ్యాచ్ ఓటమికి అతన్నే బలిపశువును (Scapegoat) చేసే ప్రయత్నం చేయడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

వేదికల ప్రాధాన్యత: "ఇండోర్ వంటి చిన్న మైదానాల్లో అతను ఆడకపోవడాన్ని సమర్థించవచ్చు. కానీ హైదరాబాద్‌లాంటి వేదికలపై అతని బౌలింగ్ వేరియేషన్స్ జట్టుకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉండేవి."

హైదరాబాద్‌లో జరిగిన నాలుగో టీ20లో విండీస్ 247 పరుగుల కొండంత లక్ష్యాన్ని విధించగా, భారత్ 223 పరుగులకే ఆలౌటై 24 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దీంతో ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్ ప్రస్తుతం 2-2తో సమమవ్వగా, బెంగళూరులో జరిగే ఐదో టీ20 మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించనుంది.



యూట్యూబ్‌లో రికార్డులు సృష్టిస్తున్న ఐఎస్ఎల్

తొలి వారంలోనే 6.5 కోట్ల వ్యూస్!

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఇండియన్ సూపర్ లీగ్ (ISL) 2026-27 నూతన సీజన్ డిజిటల్ మాధ్యమంలో సరికొత్త రికార్డులతో ఘనంగా ప్రారంభమైంది. అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ లీగ్ తొలి ఐదు మ్యాచ్‌లకు సంబంధించి యూట్యూబ్‌లో ఏకంగా 6.5 కోట్ల (65 మిలియన్) వ్యూస్ లభించగా, దాదాపు 5.2 కోట్ల మంది ప్రేక్షకులు మ్యాచ్‌లను వీక్షించారని ఈవెంట్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

డిజిటల్ డిమాండ్‌లో మైలురాళ్ళు:

అత్యధిక వ్యూస్ సాధించిన మ్యాచ్: నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ వర్సెస్ మోహన్ బగాన్ సూపర్ జెయింట్ మధ్య జరిగిన మ్యాచ్ ఇంగ్లీష్ ఫీడ్‌లో ఏకంగా 1.7 కోట్ల (17 మిలియన్) వ్యూస్‌తో అగ్రస్థానంలో నిలిచింది. హిందీ ఫీడ్‌లోనూ ఇదే మ్యాచ్ అత్యధిక వీక్షకాదరణ పొందింది.

పీక్ కన్కరెంట్ వ్యూయర్‌షిప్: ఇంటర్ కాశీ వర్సెస్ కేరళ బ్లాస్టర్స్ ఎఫ్‌సీ మ్యాచ్ ఇంగ్లీష్ ఫీడ్‌లో ఒకే సమయంలో అత్యధికంగా 3,49,073 మంది వీక్షించగా.. నార్త్‌ఈస్ట్ - మోహన్ బగాన్ మ్యాచ్ హిందీ ఫీడ్‌లో 1,00,660 మందితో ముందంజలో నిలిచింది.

ఓపెనింగ్ మ్యాచ్ జోరు: బెంగళూరు ఎఫ్‌సీ - స్పోర్టింగ్ క్లబ్ ఢిల్లీ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌కే యూట్యూబ్‌లో 89 లక్షల వ్యూస్ లభించాయి.

సబ్‌స్క్రైబర్ల ప్రవాహం: తొలి వారంలోనే లీగ్ అధికారిక యూట్యూబ్ ఛానెల్‌కు 1.2 లక్షల కొత్త సబ్‌స్క్రైబర్లు రాగా, మొత్తం సబ్‌స్క్రైబర్ల సంఖ్య 27 లక్షలకు (2.7 మిలియన్) చేరింది. లైవ్ చాట్‌లు, రియాక్షన్ల ద్వారా అభిమానుల నుంచి 16 లక్షల కామెంట్లు వచ్చాయి.

ప్రస్తుతం ఇండియన్ సూపర్ లీగ్ మ్యాచ్‌లను యూట్యూబ్‌లో ఉచితంగా ప్రత్యక్ష ప్రసారం (లైవ్) చేస్తుండటంతో,

యువరాజ్ సింగ్ హెడ్ మాస్టర్ లాంటోడు..

రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు!

బలగం టీవీ, న్యూఢిల్లీ



టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన కెరీర్ ఆరంభంలో హెడ్ మాస్టర్‌లా వ్యవహరించేవాడని, కొత్త కుర్రాళ్లను బాగా తిట్టేవాడని భారత స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ గుర్తుచేసుకున్నారు. సోనీ నెట్‌వర్క్‌లో తాను హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' షోలో రోహిత్ సరదాగా ఈ విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ బాలీవుడ్ కమెడియన్ కృష్ణ అభిషేక్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తోటి క్రికెటర్లు గనక ఆటగాళ్లు కాకపోయి ఉంటే ఏ ప్రొఫెషన్ ఎంచుకునేవారో తనదైన శైలిలో వివరించారు.

బుమ్రా డాక్టర్.. పంత్ మంచి బేబీ సిట్టర్

జస్‌ప్రీత్ బుమ్రా క్రికెటర్ కాకపోయుంటే ఖచ్చితంగా డాక్టర్ అయ్యేవాడని రోహిత్ పేర్కొన్నారు. మ్యాచ్ చివర్లో వచ్చి జట్టును, దేశాన్ని గెలిపించే బుమ్రా.. ఆ డెత్ ఓవర్లలో చావు నుంచి కాపాడే డాక్టర్‌లాగా అందరినీ బతికిస్తుంటాడని ప్రశంసించారు. ఇక రిషభ్ పంత్ గురించి చెబుతూ.. అతనికి పిల్లలతో ఆడుకోవడం అంటే చాలా ఇష్టమని, విదేశీ పర్యటనల్లో పిల్లల ప్లేట్లలో ఉన్న ఫుడ్ లాక్కుంటూ వాళ్లతో సరదాగా గడుపుతాడని, అందుకే ఆస్ట్రేలియా పర్యటనలో అతనికి 'బేబీ సిట్టర్' అనే పేరు వచ్చిందని గుర్తుచేశారు.

యువరాజ్ సింగ్ సీనియారిటీ, ప్రేమ

యువరాజ్ సింగ్ ప్రవర్తన గురించి మాట్లాడుతూ.. తాము 2006-07 కాలంలో కొత్తగా జట్టులోకి వచ్చినప్పుడు యువీ అందరినీ గట్టిగా తిట్టేవాడని, అదే సమయంలో ఎంతో ప్రేమను కూడా పంచేవాడని రోహిత్ తెలిపారు. సీనియర్లంటే ఆరంభంలో ఉండే భయాన్ని ఆయన మెల్లమెల్లగా పోగొట్టారని, తనను ఎంతో సౌకర్యంగా చూసుకున్నారని పేర్కొన్నారు. మరోవైపు, ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరించనుండటం ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

చోళ చీఫ్స్ విజయం

హిట్ ఆర్ మిస్ షూటాఫ్‌లో పృథ్వీరాజ్ యోధాస్‌పై గెలుపు

బలగం టీవీ, న్యూఢిల్లీ

ఆర్చరీ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌లో వరుసగా ఐదు ఓటములతో సతమతమైన చోళ చీఫ్స్ ఎట్టకేలకు విజయం సాధించింది. గురువారం పృథ్వీరాజ్ యోధాస్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో హిట్ ఆర్ మిస్ షూటాఫ్ ద్వారా 2-0తో గెలుపొందింది. నిర్ణీత పోటీలో ఇరు జట్లు 4-4తో సమంగా నిలవడంతో విజేతను షూటాఫ్ ద్వారా నిర్ణయించారు.

చోళ చీఫ్స్ తరఫున కొలంబియాకు చెందిన అలెజాండ్రా ఉస్కియానో, భారత క్రీడాకారిణి యుక్తా శ్రీ కొండపావులూరి లక్ష్యంలోని గోల్డెన్ ఎక్స్ రింగ్‌లో బాణాలు సంధించి విజయాన్ని అందించారు. మిగతా ఆర్చర్లు లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు. ఉస్కియానో నిర్ణీత పోటీలో 80కి 80 పాయింట్లు సాధించి ఆకట్టుకున్నారు.

ఈ విజయంతో చోళ చీఫ్స్ నాలుగు పాయింట్లకు చేరుకుని టాప్-4లో నిలిచే అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. పృథ్వీరాజ్ యోధాస్ ఆరు పాయింట్లతో కొనసాగుతోంది. శుక్రవారం జరిగే పోటీల్లో డిఫెండింగ్ చాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్‌తో చోళ చీఫ్స్, స్థానిక జట్టు కాకతీయ నైట్స్‌తో పృథ్వీరాజ్ యోధాస్ తలపడనున్నాయి. మరో మ్యాచ్‌లో మైటీ మరాఠాస్, చెరో ఆర్చర్స్ పోటీపడతాయి.

లీగ్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచే జట్లకు గ్రాండ్ ఫైనల్‌కు చేరేందుకు రెండు అవకాశాలు లభించనున్నాయి. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు అక్టోబర్ 17న ఎలిమినేటర్-1లో తలపడతాయి. విజేత ఎలిమినేటర్-2కు చేరుతుంది. ఆదివారం జరిగే షార్ట్‌కట్ డిసైడర్‌లో అగ్రస్థానాల్లోని జట్లు తలపడతాయి.

ముఖ్యాంశాన్ని లీడ్‌లోనే స్పష్టంగా చెప్పండివార్తను మరింత సంక్షిప్తంగా మార్చండి

